ప్రైవేట్ రంగంలో దళితుల రిజర్వేషన్లకు పార్లమెంటులో చట్టం తేవాలి : జేవీ ప్రభాకర్

విశాలాంధ్ర-విజయనగరం టౌన్: ప్రైవేట్‌రంగంలో దళితులకు రిజర్వేషన్లకే పార్ల మెంట్లో చట్టంతేవాలని, రాష్ట్రంలో ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ సక్రమంగా అమలు చేయాలని దళిత హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు జేవి ప్రభాకర్ అన్నారు. శనివారం స్థానిక అమర్ భవన్ లో డి హెచ్ పి ఎస్ మూడవ జిల్లా మహాసభ జిల్లా నిర్మాణ బాధ్యులు అలమండ ఆనందరావు అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన రాష్ట్ర అధ్యక్షులు జేవి ప్రభాకర్ మాట్లాడుతూ ప్రస్తుతం కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వాలు దళితులపై వ్యవహరిస్తున్న తీరు అత్యంత దారుణంగా ఉందన్నారు. రోజురోజుకు దళితులపై దాడులు పెరుగుతున్నప్పటికీ కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు పట్టించుకోవడం లేదన్నారు. అదేవిధంగా ఎన్నో పోరాటాల ఫలితంగా తెచ్చుకున్న పథకాలను ప్రస్తుత ప్రభుత్వాలు రద్దు చేయడం అన్యాయ మన్నారు. దళితులకు సాగు యోగ్యమైన భూమి కేటాయించాలని దళిత క్రైస్తవులకు ఎస్సీ హోదా కల్పించాలన్నారు. రద్దు చేయబడిన 28 పథకాలను వెంటనే పునరుద్ధరించి ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ స్త్రీలకు జనాభా ప్రాతిపదికన నిధులు కేటాయించాలన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీల ప్రభుత్వం కేటాయించిన భూములకు వెంటనే పూర్తి స్వతంత్ర హక్కులు కల్పించాలన్నారు. అనంతరం ప్రత్యేక ఆహ్వానితులుగా హాజరైన సిపిఐ జిల్లా కార్యదర్శి ఒమ్మి రమణ మాట్లాడుతూ దళితుల కోసం డి హెచ్ పి ఎస్ చేసే ఎటువంటి పోరాటానికైనా సిపిఐ పార్టీ ముందుంటుందన్నారు. స్వాతంత్రం వచ్చి ఇన్ని సంవత్సరములు అయినప్పటికీ దళితులకు సొంత భూమి లేకపోవడం బాధాకరమన్నారు. వెంటనే ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీల నుండి ఆక్రమించుకున్న భూములను వారి వారసులకు అప్పగించాలన్నారు. ఈ కార్యక్రమంలో డిహెచ్‌పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి గోక రమేష్ బాబు, డిహెచ్‌పిఎస్ జిల్లా గౌరవ అధ్యక్షులు అంబేద్కర్ అశోక్ సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి బుగత అశోక్, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు ఎస్ రంగరాజు, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కోట అప్పన్న, విజయనగరం అభివృద్ధి వేదిక జిల్లా అధ్యక్షులు షణ్ముఖరావు, నాయి బ్రాహ్మణ సంఘం నాయకులు టీవీ దుర్గారావు, భారత్ బచావో జిల్లా అధ్యక్షులు కరీం తదితరులు పాల్గొన్నారు.

అర్హులైన కౌలు రైతులందరికీ పంటరుణాలివ్వాలి

బ్యాంకర్ల సమావేశంలో కలెక్టర్ నాగలక్ష్మి

విశాలాంధ్ర-విజయనగరం: జిల్లాలో కౌలురైతు గుర్తింపు కార్డు (సి.సి.ఆర్.సి.) లు కలిగి వున్నకౌలు రైతులందరికీ వచ్చే రబీ సీజనులో పంట రుణాలు మంజూరు చేయాలని జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి బ్యాంకు అధికారులను ఆదేశించారు. ఖరీఫ్‌లో ఆశించిన స్థాయిలో రుణాలు ఇవ్వలేక పోయినందున రబీలోనైనా కౌలు రైతులకు రుణాలు మంజూరు చేయాల న్నారు. జిల్లాలో 12,734 మంది కౌలు రైతులకు సి.సి.ఆర్.సి. కార్డులను జారీచేయగా వీరిలో 1,115 మందికి రూ.3.62 కోట్లు మాత్రమే జిల్లాలోని అన్ని బ్యాంకులు కలసి ఖరీఫ్ సీజనులో రుణాలు ఇచ్చాయని, మిగిలిన వారికి రబీ పంటలకు గాను రుణాలు ఇవ్వాల్సిందేనని స్పష్టంచేశారు. జిల్లా స్థాయి బ్యాంకర్ల సమన్వయ కమిటీ సమావేశం కలెక్టర్ కార్యాలయంలో ఈ కమిటీకి ఛైర్ పర్సన్‌గా వ్యవహరిస్తున్న కలెక్టర్ అధ్యక్షతన శనివారం జరిగింది. రాష్ట్ర ప్రభుత్వం బి.సి., ఎస్.సి., ఎస్.టి., మైనారిటీ విద్యార్థులకు జగనన్న విద్యాదీవెన, వసతి దీవెన కార్యక్రమాల ద్వారా అందిస్తున్న ఆర్థిక సహాయాన్ని జమ చేసేందుకు విద్యార్థులు, వారి తల్లులకు కలసి ఉమ్మడి ఖాతాలు తెరవాలని ఆదేశాలు జారీచేసినందున ఈ ఖాతాలు తెరవడంలో అన్ని బ్యాంకులు సహకరించాలని కలెక్టర్ కోరారు. నవంబరు మూడో వారంలో జిల్లాలో వికసిత్ భారత్ సంకల్పయాత్ర ప్రారంభమవుతుందని, కేంద్ర ప్రభుత్వ ఆర్థిక సహాయంతో అమలు జరుగుతున్న వివిధ అభివృద్ధి, సంక్షేమ పథకాలపై ప్రజల్లో అవగాహన కల్పించి, ఆయా పథకాల కింద అర్హులైన వారు ప్రయోజనం పొందేలా చేయడమే యీ కార్యక్రమం లక్ష్యమని జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి పేర్కొన్నారు. సమావేశంలో ఆర్‌బిఐ ఎల్.డి.ఓ. రెహమాన్, యూనియన్ బ్యాంకు ప్రాంతీయ మేనేజర్ మాధవి, ఏపిజివిబి ప్రాంతీయ మేనేజర్ రామకృష్ణరాజు, డిఆర్‌డిఏ ప్రాజెక్టు డైరక్టర్ కళ్యాణ్ చక్రవర్తి, మెప్మా పి.డి. సుధాకర్, వ్యవసాయ శాఖ జె.డి. వి.టి. రామారావు, పశుసంవర్ధక శాఖ జె.డి. విశ్వేశ్వరరావు, సాంఘికసంక్షేమ అధికారి రామానందం, గిరిజన సంక్షేమ అధికారి చంద్రశేఖర్ తదితర్లు పాల్గొన్నారు.

సాదా సీదాగా ముగిసిన సామాజిక తనిఖీ పై ప్రజావేదిక

విశాలాంధ్ర-మెరకముడిదాం: స్థానిక మెరకముడిదాం మండల పరిషత్ ఆవరణలో శనివారం ఎంపిడి ఎంరత్నం అధ్యక్షతన జరిగిన 17 వ విడత సామాజిక తనిఖీ పై జరిగిన ప్రజావేదిక సాదా సీదాగా జరిగింది. ముందుగా సాతాంవలస పంచాయతీలో జరిగిన పనులు వివరాలును వివరించారు. పంచా యతీ రాజ్ శాఖ ద్వారా ఆరు పనులు చేపట్టటం జరిగిందన్నారు. వీటికి ఆరులక్షలు 80 వేలు రూపాయిలు వెచ్చించటం జరిగిందని తెలిపారు. అలాగే కొర్లం పంచాయతీ లో జరిగిన పనులును టి ఆర్‌పి వివరించగా కాంపౌండ్ వాళ్ళు కొలతలు లో తేడాలున్నట్లు గుర్తించటం జరిగిందన్నారు. దీనికి గాను 389 రూపాయిలు వసూలు చేయటం జరిగింది. వర్మీకంపోస్ట్ కొలతలు లో తేడా లున్నట్లు గుర్తించటంతో 10,216 రూపాయిలు రికవరీ చేయటం జరిగిందని తెలిపారు. ఎంఐ ట్యాంక్ కొలతలు తేడాలున్నట్లు గుర్తించటంతో 30,700 రూపాయిలు రికవరీ చేయటం జరిగింది అన్నారు. సోమలింగా పురం పంచాయతీ లో 44 పనులుకు గాను 72 లక్షలు రూపాయి మంజూరు చేసినట్లు టిఆర్‌పి తెలిపారు. పనులుకు రాణి వ్యక్తులకు మస్టర్ వేసినట్లు గుర్తించటం జరిగింది. అయితే సభ మధ్యలోనే సభ్యులు వెళ్ళిపోవటం గమనార్హం ఏది ఏమైనా ప్రజా వేదిక సమావేశం తూతూ మంత్రంగా జరిగిందని చెప్పవచ్చు. కార్యక్రమంలో ఎస్ ఆర్ పి మాధవరావు, వైస్ ఎంపి పి హరిబాబు, వై సీపీ నాయకులు వేణుగోపాలరావు, వెంకటరావు, వెంకటరమణ రాజు, శివరా మకృష్ణ ప్రసాద్, ఏ పి ఓ పెద్ద అప్పలనాయుడు, సర్పంచ్ లు, ఎం పి టి సి లు, గ్రామకార్యదర్శులు తదితరులు డి ఆర్ పి లు తదితరులు పాల్గొన్నారు.

సీతంలో ఘనంగా 'ఆరంభ్' పేరుతో ఫ్రెషర్స్ డే వేడుకలు

విశాలాంధ్ర-విజయనగరం టౌన్: స్థానిక గాజులరేగ పరిధిలో గల ఇంజనీరింగ్ కళాశాలలో ఆరంభ్" పేరుతో ఫ్రెషర్స్ డే వేడు కలు జరిగాయి. ఈ వేడుకలకు జేఎన్టీయూ- జివి వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ కె.వెంకట సుబ్బయ్య ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు తాను ఎంచుకున్న బ్రాంచ్‌ను ఇష్టపడి, ఆ రంగంలో తనను తాను తీర్చిదిద్దుకోవాలి మరియు ఇంజనీరింగ్ మొదటి రోజు నుండి చదువు మరియు భవిష్యత్తు పై దృష్టి పెట్టాలి" అని అన్నారు. ఈ రోజుల్లో అన్ని శాఖలు సమానమేనన్నారు. అలాగే విద్యార్థులు అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి పాఠ్యాంశాల ప్రకారం అన్ని సబ్జెక్టులను నేర్చుకోవాలని సూచించారు. మంచి పరిజ్ఞానం కోసం విద్యార్థులు ఎన్.పి.టి.ఇ.ఎల్ మరియు స్వయం కోర్సులను నిరంతరం నమోదు చేసుకోవాలన్నారు. విద్యార్థులు సుస్థిరమైన అభివృద్ధి కోసం లోతైన జ్ఞానాన్ని కలిగి ఉండాలని, దానిని తమ జీవితంలో అన్వయించుకోవాలని కళాశాల డైరెక్టర్ డాక్టర్ మజ్జి శశిభూషణ్ రావు తెలియజేశారుకళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ డి.వి.రామమూర్తి మాట్లాడుతూ విద్యార్థులు తల్లిదండ్రులను గౌరవించాలని, ఈరోజు నుంచే నూతన శకానికి ఆరంభం కావాలని, మీరంతా నవ యువభారత్ ను నిర్మించాలని కోరారు. సీతం యాజమాన్యం ముఖ్య అతిథి ప్రొఫెసర్ వెంకటసుబ్బయ్యను సత్కరించారు. అలాగే సీతం డైరెక్టర్ డాక్టర్ మజ్జి శశిభూషణరావు ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ మెంబర్, జెఎన్టీయూ-జి.వి విజయనగరం ఎంపిక అయినందుకు ముఖ్యఅతిథి చేతులమీదుగా అయనను సత్కరించారు. రోబోటిక్స్ వర్క్‌షాప్‌కు హాజరైన అధ్యాపకులకు ప్రత్యేక గుర్తింపు, జాతీయ స్థాయి శిబి రాలకు హాజరైన ఎన్.సి.సి క్యాడెట్‌లకు సర్టిఫికెట్లు అందజేశారు. వివిధ కార్యక్రమాల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు, అధ్యాపకులకు సర్టిఫికెట్లు, బహుమ తులు అందజేశారు. వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు ప్రేక్షకు లను ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో వివిధ విభాగాధిపతులు, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

కరువు గ్రామాల్లో ఉపాధి పనులు వెంటనే చేపట్టాలి

రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి దేగల అప్పలరాజు

విశాలాంధ్ర-లక్కవరపుకోట: వర్షాబా పరి స్థితిలో అనుకూలించలేని కారణంగా వరి పంట నష్టపోయిన కొత్తవలస, లక్కవరపు కోట, వేపాడ మండలాలను ప్రభుత్వం కరువు గా ప్రకటించి వెంటనే పంట నష్టపోయిన రైతులకు ఉపాధి హామీ పనులు వెంటనే కల్పించాలని రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి దేగల అప్పలరాజు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం తహసీల్దార్ టి కళ్యాణ చక్రవర్తికి వినతి పత్రం ఇచ్చిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ కరువు సహాయక చర్యలు చేపట్టాలని రైతులకు బ్యాంకు లో మంజూరు చేసిన రుణాలను మాఫీ చేయాలని, కొత్త రుణాలు మంజూరు చేయాలని, పశువులకు మేత కల్పించాలని, వ్యవసాయ అధికారులు, రెవెన్యూ అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి సర్వే చేపట్టి రైతు పంట నష్టాన్ని అంచనా వేసి ప్రభుత్వానికి నివేదిక సమర్పించాలని, నష్టపోయిన రైతుకు ఎకరాకు రూ.30వేలు నష్టపరిహారం చెల్లించాలని ప్రభుత్వాన్ని కోరారు.

రాష్ట్రస్థాయి రగ్బీ పోటీలకు ఇద్దరు ధర్మవరం విద్యార్థుల ఎంపిక

విశాలాంధ్ర -శృంగవరపుకోట: శృంగవరపుకోట మండలం, ధర్మవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన బాలుడు, బాలిక ఎస్ జి ఎఫ్ రాష్ట్రస్థాయి రగ్బీ పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ డాక్టర్ పొట్నూరు శ్రీరాములు శనివారం తెలిపారు. వీరు బొండపల్లి మండలం గరుడబిల్లిలో జరిగిన జిల్లా స్థాయి స్కూల్ గేమ్స్ రగ్బీ పోటీల నుండి ఎంపిక అయ్యారని, అండర్ 17 విభాగంలో పెద్దింటి రాజేష్, చుక్క పావనిలు ఈనెల 20వ తేదీ నుండి 22 వ తేదీ వరకు కర్నూలు జిల్లాలో జరగబోవు రాష్ట్రస్థాయి ఎస్ జి ఎఫ్ రగ్బీ పోటీలలో విజయనగరం జిల్లా జట్టుకు ప్రాతినిధ్యం వహిస్తారని శ్రీరాములు తెలిపారు. ఎంపికైన క్రీడాకారులను హెచ్ఎం బంగారు ఉమామహేశ్వరరావు, ఉపప్రధానోపాధ్యాయులు సగుబండి శివరామకృష్ణ , రహీం షేక్ లాల్, పొట్నూరు శివాజీ, సబ్బవరపు సతీష్,తమ్మినేని రాజేష్, పాపారావు, చింతాడ కృష్ణంరాజు, బుర్ర జయ, ఉపాధ్యాయులు అభినందనలు తెలియజేస్తూ రాష్ట్ర, జాతీయ స్థాయిలో కూడా మంచి పేరు ప్రఖ్యాతులు కనబరచాలని, ఇటు పాఠశాలకు జిల్లాకు మంచి పేరు తేవాలని ఆకాంక్షించారు.

ఓటర్ల క్లెయింలపై బీఎల్‌వోలకు అవగాహన ఉండాలి

తహశీల్దార్ హేమంత్‌కుమార్

విశాలాంధ్ర-జామి: ఓట్లు చేర్పులు, మార్పులకు సంభందించి వచ్చే క్లెయింల పట్ల బిఎల్‌వోలు జాగ్రత్త గా వ్యవహరించాలని తహశీల్దార్ జె. హేమంత్ కుమార్ సూచించారు. శనివారం మండలంలోని జెడి వలస. ఆర్‌బిపురం, గొడుకొమ్ము, భీమసింగి తదితర గ్రామాలలో ఆయన పరిశీలన నిమిత్తం వళ్లారు. ఈసందర్బంగా ఆయా కేంద్రాలలో బిఎల్‌వోలతో మాట్లాడుతూ రిజిస్టర్ మెయింటైన్స్ గురించి వివరించారు. అలాగే వివిధ రకాల ఓటర్లు క్లెయింలపై అవగాహన కలిగి క్లెయింలను ఏవిదంగా పరిష్కరించవచ్చో శిక్షణఇచ్చారు. ఎస్ఎస్ఆర్-24లో భాగంగా బూత్ స్థాయి అధికారులకు పలు అంశాలపై శిక్షణ ఇస్తున్నామని, అందుకుగాను 6రోజులపాటు షెడ్యూల్‌ను తయారు చేసామన్నారు. షెడ్యూల్‌లో భాగంగా పలు సచివాలయాల పరిదిలోని బిఎల్‌వోల పని తీరును పరిశీలించామన్నారు. కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ నెక్కలి కిశోర్ పాల్గొన్నారు.

కుల గణన పై అవగాహన సదస్సు

విశాలాంధ్ర-పూసపాటిరేగ :ప్రభుత్వం చేపడుతున్న కుల గణన పై శనివారం ఉదయం స్థానిక ఎంపీడీవో ఆఫీస్ లో అవగాహన కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో మండలంలో గల 22 పంచాయతీల సెక్రటరీలు సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు కుల గణన కొరకు ప్రభుత్వం ప్రత్యేక యాప్ ను రిలీజ్ చేస్తుందని దానిలో వాలంటీర్లు తమకు ఇచ్చిన 50 కుటుంబాల యొక్క కుల వివరాలు చెప్పిన విధంగా

మాత్రమే నమోదు చే య ం వ ల ని ఉంటుందని తెలిపారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో తో పాటు మండల తా ని ల్దా ర్ పాల్గొన్నారు.

సామాజిక న్యాయం వైసిపి తోనే సాధ్యం

ఎమ్మెల్యే అప్పల నరసయ్య

విశాలాంధ్ర-గజపతినగరం: సామాజిక న్యాయం వైసిపి తోనే సాధ్యపడుతుందని ప్రజలు భావిస్తున్నట్లు గజపతినగరం ఎమ్మెల్యే బొత్స అప్పల నరసయ్య అన్నారు శనివారం పార్టీ కార్యాలయం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రోడ్లు మరమ్మతులకు సీఎం జగన్మోహన్ రెడ్డి నిధులు మంజూరు చేస్తామని ఆమె ఇచ్చినట్లు తెలిపారు. నియోజకవర్గంలో ఏ మారుమూల చూసిన రోడ్లు వేయడం వైసిపి పాలనలోనే జరిగిందని టిడిపి జనసేన పార్టీలు రోడ్లు బాగోలేదని ప్రచారం ఎంతవరకు సబబు అన్నారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ వేమలి ముత్యాల నాయుడు, జడ్పిటిసి గార తవుడు మండల పార్టీ అధ్యక్షులు బూడి వెంకటరావు పిఎసిఎస్ అధ్యక్షులు కరణం ఆదినారాయణ వ్యవసాయ మండలి చైర్మన్ సామంతుల పైడిరాజు వైసిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

రహదారులు నిర్మాణాలు చేపట్టాలి

విశాలాంధ్ర-బొబ్బిలి : రాష్ట్రంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రహదారి నిర్మాణ పనులు చేపట్టడంలో విఫలం చెందారని దీంతో ప్రయాణికులు పలు ప్రమాదాలు బారిన పడుతున్నారని తక్షణమే నిర్మాణ పనులు చేపట్టాలని డిమాండ్ చేశారు. పట్టణం పూల్ బాగ్ రోడ్ల దుస్థితిపై టీడీపీ, జనసేన నాయకుల జనసేన ఇన్చార్జ్ గిరడా అప్పలస్వామి, టిడిపి పట్టణ అధ్యక్షులు రాంబార్కి శరత్ లో ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు.రాష్ట్ర టీడీపీ, జనసేన పార్టీ ఉమ్మడి కార్యాచరణలో భాగంగా గుంతల రహదారులను బాగుచేయాలని నిరసన కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు.ఈ ఈ కార్యక్రమంలో టీడీపీ తరపున పట్టణ అధ్యక్షుడు రాంబార్కి.శరత్ బాబు , మండల తెలుగు యువత అధ్యక్షుడు అల్లు.కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

సౌత్ జోన్ స్థాయి మహిళా వాలీబాల్ పోటీలకు ఎంపికైన అవంతీస్ కాలేజ్ విద్యార్థిని

విశాలాంధ్ర-గరివిడి: స్థానిక గరివిడి,అవంతీస్ సెయింట్ థెరిస్సా ఇంజనీరింగ్ కాలేజీలో శనివారం ఉదయం ఈ నెల 16,17 వ తేదీల్లో %జీచీఖ% గురజాడ,విజయనగరం యూనివర్సిటీ స్థాయి మహిళా వాలీబాల్ పోటీలు అవంతి ఇంజినీరింగ్ కాలేజ్, నర్సీపట్నం వారు నిర్వహించారు.ఈ పోటీల్లో అవంతీస్ సెయింట్ థెరీస్సా ఇంజనీరింగ్ కాలేజీ,గరివిడి బి.టెక్ సెకండ్ ఇయర్ ఈ.సి.ఈ విభాగానికి చెందిన "కారు కీర్తి "అనే విద్యార్థిని డిసెంబర్ నేలలో 8వ తేదీ నుండి 12 తేదీ వరకు తిరుపతి శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం లో జరగబోయే సౌత్ జోన్ స్థాయి మహిళా వాలీబాల్ పోటీలకు ఎంపిక అయ్యారు.ఈ ఎంపికల్లో జేఎన్‌టీయూ గురజాడ,విజయనగరం యూనివర్సిటీ పరిధిలో ఉన్న వివిధ ఇంజనీరింగ్ కాలేజీల 72 మంది మహిళా విద్యార్థులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ వి.జాషువ జయప్రసాద్ గారు ఎంపికైన విద్యార్థిని ని అభినందించి, మాట్లాడుతూ భవిష్యత్తులో మరెన్నో జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొని, పతకాలు సాధించాలని ఆకాంక్షించారు. మరియు అనుదిన విద్యా ప్రణాళిక తో పాటు ఇటువంటి %వఞతీఞ ఖవ్శిఱజఱవం% ల్లో ప్రతిభ కనబరచటం ద్వారా జీవితంలో ఉన్నత ఆశయాలు సాధించడానికి మార్గం సులభతరం అవుతుందని పేర్కొన్నారు.అలాగే భవిష్యత్తులో విద్యార్థులకు మరింతగా శిక్షణ ఇచ్చి మరెన్నో పథకాలు సాధించేదిగా శిక్షణ ఇస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ బి.వెంకటరమణ, ఏవో జి.అనిల్ కుమార్,కాలేజీ వ్యాయామ ఉపాధ్యాయులు ఎమ్.ఈశ్వరావు,పి. ధనుంజయ్ పాల్గొన్నారు

పార్వతీపురం మన్యం

ఎమ్మెల్యే ఇంటి ముందు బీజెపి బిక్షాటన

విశాలాంధ్ర-పార్వతీపురం టౌన్: స్థానిక శాసనసభ్యులు ఇంటి ముందు బిజెపి నాయకులు భిక్షాటన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ పార్టీ నాయకులు మాట్లాడుతూ రాష్ట్ర బిజెపి అధ్యక్షురాలు దగ్గుపాటి పురందేశ్వరి ఆదేశాలు మేరకు,రాష్ట్ర బిజెపి ఎస్సీ మోర్చా అధ్యక్షులు గుడిశ దేవానంద్, పార్వతిపురం మన్యం జిల్లా బిజెపి అధ్యక్షులు ద్వారపురెడ్డి శ్రీనివాసరావు సూచనలమేరకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎస్సీ, ఎస్.టి,ల అభివృద్ధి కొరకు ప్రతిపాదించిన 27 పథకాలను తుంగలో తొక్కినందుకు, నిరసనగా జిల్లా ఎస్సీ మోర్చా అధ్యక్షులు సుందర ఆనందరావు, పార్వతీపురం నియోజకవర్గం బిజెపి కన్వీనర్ సొండి సంజీవి మాస్టారు ఆధ్వర్యంలో జరిగిన ఈ నిరసన-భిక్షాటన లో బిజెపి జోనల్ ఇంచార్జ్ ఆదినారాయణ ముఖ్యఅతిథిగా పాల్గొని పార్వతీపురం శాసన సభ్యులు అలజంగి జోగారావు ఇంటి ముందు బిజెపి కార్యకర్తలతో భిక్షాటన చేశారని, ఎస్సీ ఎస్టీల కోసం ప్రతిపాదించిన 27 పథకాలను తుంగలో పెట్టి, సబ్ ప్లాన్ నిధులన్నీ దారి మళ్లించి రాష్ట్రంలో ఉన్న ఎస్సీ ఎస్టీలకు ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ద్రోహం చేశారని స్థానిక ఎమ్మెల్యే కు వివరిస్తూ దళిత, గిరిజనులకు న్యాయం జరిపించమని ఎమ్మెల్యే ద్వారా ప్రభుత్వానికి తెలియజేస్తున్నట్లు ఆదినారాయణ లికిత పూర్వక వినతిపత్రాన్ని అందించారు. నియోజకవర్గం బిజెపి కన్వీనర్ సొండి సంజీవి శాసనసభ్యులుతో మాట్లాడుతూ అభివృద్ధికై ప్రత్యేక కార్పొరేషన్లు ఏర్పాటు చేశారు.కానీ వాటివల్ల ఏమాత్రం ప్రయోజనం లేదనియు, ఎస్.సి, ఎస్టి బ్యాక్లాగ్ పోస్టులు జిల్లాలో ఉన్నప్పటికీ ఇంటర్వ్యూలు చేపట్టలేదని, భూమిలేని నిరుపేద దళిత గిరిజనులకు ఎటువంటి భూమి కూడా మంజూరు చేయలేదని నిరుద్యోగులకు ఉపాధి కూడా చూపట్టలేదన్నారు. అందులకు గాను భిక్షాటన చేస్తున్నామని ఇన్చార్జి ఆదినారాయణ,ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షులు సుందర ఆనంద వివరించారు.జిల్లా కార్యదర్శి పి.అప్పారావు, జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షులు కనకారావు, యువమోర్చా అధ్యక్షులు పవన్, సురేష్, గణేష్ బిక్షటనలో పాల్గొన్నారు.

మహిళా సర్పంచ్ లకు బదులు వారి భర్తల హల్చల్...!

విశాలాంధ్ర-కురుపాం: మండల సర్వసభ్య సమావేశంలో శనివారం మహిళా సర్పంచ్ లకు బదులుగా వారి భర్తలు సమస్యలు పైఅదికారులు ను ప్రశ్నిస్తూ హల్చల్ చేశారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పాటు అయిన వెనువెంటనే చట్టపరమైన సమావేశాలు లో మహిళా ప్రజాప్రతినిధులు కు బదులుగా భర్త లు హాజరు కావద్దని సూచిస్తూ ఆదేశించారు. కానీ మండల సర్వసభ్య సమావేశం నకు అధ్యక్షత వహించిన ఎంపీడీవో నియంత్రణ చేయాల్సిఉన్నప్పటికీ ఆయనే స్వయంగా అనుమతించటంతో అదికారులు ను నిలదీశేందుకు డమ్మీలు సిద్ధమయ్యారు. అందులో ప్రధానంగా గొటివాడ, ఏగులవాడ ,కిచ్చాడ , సర్పంచ్ లకు బదులుగా భర్తలు ,పి లేవిడి సర్పంచ్ తోపాటు భర్త ,వబ్బంగి ఎంపీటీసీ తో పాటు సమీప బందువు హాజరయ్యారు.. చట్టసభల్లో మహిళలు కు అగ్రస్థానం కల్పించాలని ప్రభుత్వం ఎన్ని అవకాశాలు కల్పిస్తున్నప్పటికీ ఇంకా రెండు కుర్చీ లు...మరికొన్ని చోట్ల మహిళా ప్రజాప్రతినిధులు కుబదులుగా భర్త లు పెత్తందారీ వ్యవస్థ లను పరోక్షంగా నడుపుతూ ఉన్నారనేందుకు ఇలాంటి ద్రృశ్యాలే నిదర్శనం అని చెప్పక తప్పదు.

కులగణన పై శిక్షణా తరగతులు

విశాలాంధ్ర-పార్వతీపురం టౌన్: ప్రభుత్వము ఆదేశాలు ప్రకారం పార్వతీపురం పురపాలక సంఘ పరిధిలో గల వార్డు సచివాలయ సెక్రటరీలకు ఈనెల 27వ తేదీ నుంచి నిర్వహించబోవు కుల గణన కార్యక్రమముపై శనివారం శిక్షణ తరగతులను పురపాలక సంఘ కార్యాలయము నందు రెండు విడతలలో మున్సిపల్ కమిషనర్ జె. రామఅప్పలనాయుడు ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ శిక్షణ తరగతులలో డివిజన్ ఉపకరణానికధికారి కె. జయప్రకాష్, అసిస్టెంట్ స్టేటిస్టికల్ ఆఫీసరు పి.బి.వి.వి వీర నాయుడు, పట్టణ ప్రణాళిక విభాగాధికారి పి. కనకరావులు మాట్లాడుతూ సదరు కార్యక్రమం నందు వార్డు ప్రజలు నుండి ఆరోగ్య, సామాజిక, ఆర్థిక,విద్య,కుల మొదలగు సామాచారము సేకరించిఈ సర్వే ఆధారముగా వచ్చే సమాచారంతో అభివృద్ధి ప్రణాళిక రచన, విధాన నిర్ణయాలు ప్రభుత్వము వారిచే నిర్ణయించబడతాయని కావున 1931వ సంవత్సరము తరువాత మరలా నిర్వహించబడుచున్న ఈ కుల గణన సర్వే కార్యక్రమంనకు యావన్మంది ప్రజలు సహకరించవలసినదిగా కోరారు.

గుంతలతో ఎన్నాళ్ళు మనకీ పాట్లు అనే కార్యక్రమం

టీడీపీ, జనసేన పార్టీ నాయకులు

విశాలాంధ్ర-మక్కువ : మండలంలో గుంతల తో ఎన్నాళ్ళు మనకీ పాట్లు అనే కార్యక్రమం తెలుగు దేశం పార్టీ పిలుపు మేరకు తెలుగు దేశం,జనసేన పార్టీ నాయుకు లు మక్కువ మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు శ్రీ గుల్ల వేణుగోపాల్ నాయుడు ఆధ్వర్యంలో మక్కువ ప్రధాన కేంద్రం లో సాలూరు ,దుగ్గేరు మక్కువ ఆర్అండ్‌బి రోడ్ లో దాదాపు నాలుగున్నర సంవత్సరాలు గా ఏర్పడిన పెద్ద,పెద్ద గుంతలు కనీసం మరమ్మత్తులకు కూడా నోచుకోని వైనం..ఈ ఆర్ అండ్ బి రోడ్డు పై ఏర్పడిన గుంతలు కనీసం మరమ్మత్తులు కూడా చేయని వై.సి.పి. ప్రభుత్వం పై నిరసన కార్యక్రమ%శీ% చేయడం జరిగింది.ఈ కార్య క్రమంలో మండల తెలు గుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి బి.గౌరీ శంకర్ రావు, మండల టీడీపీ సీనియర్ నాయ కులు మావిడి ప్రసాద్ నాయుడు డాక్టర్ పి.మల్లేశ్వర రావు గొంగాడ భూషణ్ రావు మి0ది సింహాచలం రౌతు రామకృష్ణ చొంగల శ్రీనివాసరావు మత్స గోదావరి కొల్లి బలరామ చింతల తవిటి నాయుడు పోలి నాయుడు మరియు జనసేన నాయుకులు చప్ప రమేష్ తెలుగు దేశం పార్టీ నాయకులు,కార్యకర్తలు , అభిమానులు పాల్గొన్నారు.

డిసెంబరు 9న జాతీయ లోక్ అదాలత్

విశాలాంధ్ర-పార్వతీపురం/బెలగాం : డిసెంబర్ 9వ తేదీన జాతీయ లోక్ అదాలత్ ను నిర్వహించడం జరుగుతుందని రెండవ అదనపు జిల్లా జడ్జి ఎన్. దామోదర రావు తెలిపారు. జాతీయ లోక్ అదాలత్ నిర్వహణపై సంబంధిత శాఖలతో స్థానిక జిల్లా కోర్టు ప్రాంగణంలో శనివారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కక్షిదారులు జాతీయ లోక్ అదాలత్ ను ఉపయోగించుకోవాలని కోరారు. జాతీయ లోక్ అదాలత్ లో వెలువరించి తీర్పులకు పరిపూర్ణత ఉందన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి ఎ.రమేష్, అడిషనల్ జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ డి.సౌజన్య, సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ వి. నాగేశ్వర రావు పార్వతీపురం బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ ఎన్. శ్రీనివాస రావు, పార్వతీపురం రూరల్ సీఐ బి. సిచ్. స్వామినాయుడు, ఎన్ఫోర్స్మెంట్ ఇన్స్పెక్టర్ ఎల్. ఉపేంద్ర, న్యాయవాదులు, పోలీస్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

శత శాతం ఫలితాలు సాధించాలి : ఆర్డిఓ హేమలత

విశాలాంధ్ర-కొమరాడ: వచ్చే ఏడాదిలో జరగబోయే పదవ తరగతి పరీక్షల్లో విజయ శత శాతం సాధించాలంటూ ప్రతి ఒక్క విద్యార్థికు రెవిన్యూ డివిజనల్ అధికారి కె హేమలత అన్నారు. కొమరాడ కేజీబివి పాఠశాల ప్రత్యేక అధికారిగా శనివారం ఆర్డిఓ సందర్శించారు. తరగతులు ఏకాగ్రతతో వినాలని, సందేహాలు వెంటనే నివృత్తి చేసుకోవాలని సూచించారు. పదవ తరగతి పరీక్షల్లో గత ఏడాది జిల్లా రాష్ట్రంలో ప్రథమ స్థానంలో నిలిచిందని అన్నారు. ఈ ఏడాది కూడా మనమే ప్రథమ స్థానంలో ఉండాలని, పదవ తరగతి విద్యార్థులు చక్కగా చదివి జిల్లాకు మంచి పేరు తేవాలని పిలుపునిచ్చారు. విజయానికి దగ్గరి మార్గాలు లేవని ఇష్టంతో కష్టపడి చదివితే విజయం సాధించగలమని అన్నారు. మనం బాగా చదివితే మన భవిష్యత్తు బాగుంటుందని ఆమె పేర్కొన్నారు. చదువుకు పేదరికం వంటి అంశాలు అడ్డుకాదని గుర్తించాలని ఆమె అన్నారు. తెలివితేటలు అందరికీ సమానమేనని ఏకాగ్రతతో చదివిన వారు మంచి విజయాలు సాధిస్తారని అన్నారు ఈ కార్యక్రమంలో కేజీబీ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

జాతీయ ఫెన్సింగ్ పోటీలకు ఇరువురి ఎంపిక

విశాలాంధ్ర-పార్వతీపురం టౌన్: జాతీయ స్థాయి ఫెన్సింగ్ పోటీలకు పట్టణానికి చెందిన ఇరువురు విద్యార్థులు ఎంపికయ్యారని అనిల్ శర్మ ఫెన్సింగ్ అకాడమీ నిర్వాహకులు అనిల్ శర్మ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నవంబర్ 1 2 3 తేదీలలో నంద్యాల జిల్లాలో రాష్ట్రస్థాయి పోటీ నిర్వహించడం జరిగిందని ఈ పోటీలలో అండర్ 19 కేటగిరీలో ముగ్గురు బాలికలు ఒక బాలుడు పథకాలు సాధించారని జాతీయ స్థాయి పోటీలకు పట్టణానికి చెందిన చైతన్య జోష్ శర్మ, హర్షితా శర్మ అర్హత సాధించారని వీరిరువురు స్థానిక వాసవి కళాశాలలో ఇంటర్మీడియట్ విద్యను అభ్యసిస్తున్నారని వీరు ఈనెల 20 నుంచి 24వ తేదీ వరకు జమ్మూలో జరగనున్న జాతీయస్థాయి పోటీలలో పాల్గొంటారని కోచ్ అనిల్ శర్మ తెలిపారు.

ధాన్యం కొనుగోలుపై శిక్షణ

విశాలాంధ్ర-సీతానగరం: మండలం లోని గ్రామ వ్యవసాయ సహాయకులు, టెక్నికల్ అసిస్టెంట్లు, డేటా ఎంట్రీ ఆపరేటర్లు అప్రమత్తంగా, ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా రైతులకు మెరుగైన సేవలు అందించేందుకు కృషిచేయాలని మండల వ్యవసాయ అధికారి అవినాష్, సివిల్ సప్లయస్ టెక్నికల్ అసిస్టెంట్ కళ్యాణ్‌లు తెలిపారు. ఒక రోజు శిక్షణను పెదభోగిల రైతు భరోసా కేంద్రం వద్ద నిర్వహించి పలు అంశాలపై శిక్షణ ఇచ్చారు.

గుర్తుతెలియని రైలు ఢీకొని వ్యక్తి మృతి



విశాలాంధ్ర-బెలగాం: గుర్తుతెలియని రైలు ఢీకొని వ్యక్తి మృతి చెందిన సంఘటన శనివారం చోటు చేసుకుంది. పార్వతీపురం రైల్వే పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. పార్వతీపురం టౌన్ రైల్వే స్టేషన్ ఒకటో నెంబర్ రైల్వే ప్లాట్ ఫామ్ సమీపంలో గుర్తు తెలియని రైలు ఢీకొని వ్యక్తి మృతి చెందాడన్న సమాచారం మేరకు వెంటనే రైల్వే పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని విచారించగా మృతుడు పార్వతీపురం మున్సిపాలిటీ కొత్తవలస కొత్తవీధికి చెందిన పంచాది కృష్ణగా గుర్తించినట్టు ఒకటో నెంబర్ ప్లాట్ ఫామ్ రైల్వే లైన్ నుండి రెండవ నెంబర్ ప్లాట్ ఫామ్ వైపు వెళ్తుండగా గుర్తు తెలియని రైలు ఢీకొనడంతో అక్కడికక్కడే మృతి చెందాడని తెలిపారు. మృతదేహాన్ని వెంటనే పార్వతీపురం జిల్లా ఆసుపత్రికి తరలించి పోస్టుమార్టం నిర్వహించి మృతదేహాన్ని కుటుంబీకులకు అందజేసినట్లు, పార్వతీపురం రైల్వే పోలీస్ హెడ్ కానిస్టేబుల్ రత్నకుమార్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. మృతుడు రైల్వే గ్యాంగ్ మెన్ గా పనిచేసి రిటైర్మెంట్ అయ్యాడు. మృతునికి భార్య లక్ష్మి, ముగ్గురు వివాహమైన కుమార్తెలు వున్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు వేగవంతం చేయాలి..



విశాలాంధ్ర-కురుపాం: కురుపాం మండలం లో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు వేగవంతం చేయాలని ఎంపీపీ శెట్టి పద్మావతి ,మండల సభ్యులు అదికారులను కోరారు. శనివారం ఎంపీడీవో వివి శివరామప్ప అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సభ్యులు రెవెన్యూ, వ్యవసాయ శాఖ అధికారులు ధాన్యం కొనుగోలు కు అవసరమైన గోనె సంచులు ,ఇతర సౌకర్యాలు కల్పించాలని కోరారు. తహసీల్దార్ రమేష్ కుమార్ మాట్లాడుతూ ధాన్యం మిల్లు లకు రవాణా చేసేందుకు మండలం లోని వాహనాలు జిపిఎస్ పరికరాలు ఏర్పాటు చేయాలని ప్రభుత్వం ఆదేశించిందని దీనిపై గ్రామాల్లో అవగాహన కల్పించాలని సూచించారు. గత రెండేళ్ల గా వ్యవసాయ శాఖ ఆద్వర్యంలో గిరిజన రైతులకు టార్పాలిన్ పంపిణీ చేపట్ట లేదని ఎన్ని సార్లు ధరఖాస్తుల ను పెట్టిన ప్రయోజనం లేదని నిలదీశారు. రైతుల అవసరాలకు ఉపయోగ పడేల ముందస్తుగా వ్యవసాయ శాఖ ఏర్పాటు చేయాలని కోరారు. కురుపాం మండలం లోని అంగన్వాడీ కేంద్రాలు ద్వారా లబ్ధిదారులకు పౌష్టికాహారం సక్రమంగా పంపిణీ జరుటంలేదని సభ్యులు ఐసిడిఎస్ సూపర్ వైజర్ ని నిలదీశారు. సాంకేతిక కారణాల రీత్యా కొందరు కి ఇవ్వలేక పోవడం వాస్తవం అని తెలిపారు. ఎన్ని పిర్యాదు లు వచ్చిన సిబ్బంది తీరు మారడం లేదని సభ్యులు ధ్వజమెత్తారు.కార్యక్రమంలో జిల్లా పరిషత్ కోఆప్షన్ మెంబర్ షేక్ నిషార్ ,జడ్పీటీసీ సుజాత ఎంపీటీసీలు ,సర్పంచ్ లు పాల్గొన్నారు. ..

విద్యార్థులకు పుస్తక పఠనం పోటీలు - శాఖ గ్రంథాల అధికారి బీ మేరీ నిర్మలాదేవి

విశాలాంధ్ర-లక్కవరపుకోట : గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా శనివారం శాఖ గ్రంథాలయంలో విద్యార్థులకు పుస్తక పఠనం, వ్యాసరచన, క్విజ్, క్యారమ్స్ తదితర పోటీలు నిర్వహించామని గ్రంథాలయ అధికారి తెలిపారు, ముందుగా ర్యాలీ నిర్వహించి విద్యార్థులకు విద్యార్థులు ప్రతి పోటీలు పోటీ తత్వాన్ని నేర్చుకోవాలని తెలిపారు అలాగే విద్యార్థులు తమ తమ మేధో సంపత్తిని మెరుగుపరుచుకునే విధంగా కృషి చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పి సతీష్, రాజు, గోపి, జడ్పీ హైస్కూల్, ఏపీ మోడల్ స్కూల్, కేజీబీవీ విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా విద్యార్థులకు వ్యాసరచన, డ్రాయింగ్ పోటీలు..

విశాలాంధ్ర-శృంగవరపుకోట : శృంగవరపుకోట శాఖా గ్రంథాలయంలో 56వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు సందర్భంగా పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు డ్రాయింగ్, వ్యాసరచన, డిబేట్, క్విజ్ పోటీలను ప్రభుత్వ బాలుర హైస్కూల్ తెలుగు టీచర్ వి.మల్లేశ్వరరావు, బొడ్డవర స్కూల్, తెలుగు టీచర్ ఎస్.శ్రీదేవి ఆధ్వర్యంలో శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో లైబ్రేరియన్ దామోదర శ్రీధర్, వివిధ పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యార్థులకు చిత్రలేఖనం పోటీలు

విశాలాంధ్ర-పార్వతీపురం టౌన్: పట్టణంలోని జిల్లా శాఖ గ్రంథాలయంలో 56వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా విద్యార్థి, విద్యార్థినిలకు చిత్రలేఖనం పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రంథాలయం నిర్వాహకులు ఆరిక ధర్మారావు మాట్లాడుతూ గ్రంథాలయం ఈనెల 19వ తేదీ వరకు నిర్వహించడం జరుగుతుందని అందులో భాగంగానే పిల్లలకు చిత్రలేఖనం పోటీలు నిర్వహించామని తెలిపారు. ఈ పోటీలలో ఆకట్టుకున్న చిత్రాలకు పెద్దల సమక్షంలో బహుమతులు అందచేయడం జరుగుతుందన్నారు.

ఆవు దూడకు మేజర్ ఆపరేషన్ చేసి కాలును తొలగించిన పశువైద్య సిబ్బంది

విశాలాంధ్ర-సీతానగరం: మండలంలోని పనుకు పేటకు గ్రామానికి చెందిన రైతు మూడడ్ల.భానుకు చెందిన ఆవుదూడకు వెనుకకాలుకు బలమైన గాయం తగలడంతో సీతానగరం పశువైద్యశాఖ సహాయ డైరెక్టర్ డాక్టరు దీనకుమార్ తన సిబ్బందితో కలిసి మేజర్ ఆపరేషన్ చేసి కాలును తొలగించారు. 20రోజుల క్రితం పుట్టిన దూడను శుక్రవారం వ్యాన్ ఢీకొనడంతో వెనుకకాలుకు తీవ్ర గాయాలయ్యాయి. దీంతో సీతానగరం పశువైద్య కేంద్రానికి తీసుకొనిరాగా వెంటనే శస్త్ర చికిత్స చేశారు. వైద్యులు, వైద్య సిబ్బంది పర్యవేక్షణలో నిర్వహించి, వైఎస్సార్ పశు సంచార వ్యాను ద్వారా వారానికి సరిపడే మందులు అందజేసారు. ఈకార్యక్రమంలో ఎల్ ఎస్ ఏ హేమంత్, సచివాలయం వెటర్నరీ అసిస్టెంట్ జానకి, వైఎస్సార్ పశు సంచార వ్యాను సిబ్బంది పాల్గొన్నారు.

పది విద్యార్థులు ప్రణాళిక బద్ధంగా చదవాలి: తహశీల్దార్ రమణ

విశాలాంధ్ర-సీతానగరం: పదవతరగతి విద్యార్థులు క్రమశిక్షణతో ఉండి, ప్రణాళిక బద్ధంగాచదవి ఉత్తమ ఫలితాలు సాధించాలని తహశీల్దార్ ఎన్వీ రమణ పిలుపునిచ్చారు. శనివారంనాడు స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించారు. మన్యం జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు బూర్జ ఉన్నత పాఠశాలలో 9వ,10వ తరగతి చదువుతున్న విద్యార్థినీ, విధ్యార్థులకు పలు సూచనలను అందచేశారు. బాగా చదువుకొని మంచి ఫలితాలు సాధించి తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు పేరు తేవాలని సూచించారు. అన్నింటికి పదోతరగతే మూలమని చెప్పారు. ప్రభుత్వం నాడు-నేడు ద్వారా పెద్ద ఎత్తున మౌలికసదుపాయాలు కల్పించడం జరిగిందన్నారు. ప్రభుత్వం అందజేస్తున్న సేవలను సద్వినియోగం చేసుకొని బాగా చదువుకొని ఉన్నతస్థాయిలో స్థిరపడాలని కోరారు. ఈకార్యక్రమంలో మండల విద్యాశాఖాధికారి-2 ఎం వెంకటరమణ, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయరాలు ఇల్లా ప్రసన్నలక్ష్మి, ఉపాధ్యాయసిబ్బంది పాల్గొన్నారు.

అగ్నిప్రమాద బాధితులకు రూ.25వేల ఆర్థిక సాయమందించిన ఎమ్మెల్సీ సతీమణి

విశాలాంధ్ర-శృంగవరపుకోట : పాదయాత్రలో ఉన్న ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు స్థానిక నాయకుల ద్వారా ఎస్.కోట మండలం, బొడ్డవర పంచాయతీ మరుపల్లి గ్రామంలో ఇటీవల అగ్నిప్రమాదం జరిగిన విషయాన్ని తెలుసుకున్నారు. ఎమ్మెల్సీ రఘురాజు సూచనలు మేరకు ఎస్.కోట వైస్ ఎం.పి.పి సుధారాజు ఐదుగురు బాధితులను పరామర్శించి అగ్నిప్రమాదం జరిగిన ఇళ్ళను శనివారం సందర్శించారు. తక్షణ సహాయం క్రింద ప్రతి కుటుంభానికి రూ.5,000/-లు చొప్పున మొత్తం రూ.25,000/-లు ఆర్థిక సహాయం అందించారు. స్థానిక నాయకుల సహకారంతో ప్రతి కుటుంభానికి 20 కేజీల బియ్యం, కూరగాయలు, నూనె, దుప్పట్లు తదితర నిత్యావసర సరుకులు అందజేసారు. అధికారులతో మాట్లాడి ప్రభుత్వం తరపున సహాయం, పక్కా ఇళ్ళ నిర్మాణం జరిగేలా చుస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ దేవపురపు మీనా, ఎం.పి.టి.సి లగుడు లక్ష్మి, వైస్ సర్పంచ్ అప్పారావు, వార్డు మెంబర్ దొర, నాయకులు మురళీరాజు, సన్యాసిదేముడు, పి.అప్పారావు, డి.శంకర్, నరసింగరావు, గ్రామస్థులు పాల్గొన్నారు.

ఓటరుగా నమోదు కండి : ఎన్నికలలో ఆదర్శంగా నిలవండి



విశాలాంధ్ర-పార్వతీపురం: యువత ఓటరుగా నమోదై ఎన్నికలలో ఆదర్శంగా నిలవాలని రెవిన్యూ డివిజనల్ అధికారి మరియు ఓటరు నమోదుఅధికారి కె.హేమలత పిలునిచ్చారు. ఓటరు నమోదుపై శ్రీ వేంకటేశ్వర ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విద్యార్థుల అవగాహన కార్యక్రమంలో శనివారం పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 18 సంవత్సరాలు పూర్తయిన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదుకు అర్హులన్నారు. ప్రస్తుతం ఓటరు జాబితా సవరణ కార్యక్రమం జరుగుతుందని, 2024 జనవరి 1వ తేదీ నాటికి 18 సంవత్సరాలు పూర్తి అయిన యువత ఓటరుగా నమోదుకు అర్హులన్నారు. యువత బాధ్యతాయుతంగా ఉండాలని, ఎన్నికల ప్రక్రియలో క్రియాశీలంగా ఆలోచించాలని ఆమె సూచించారు. ప్రజాస్వామ్య దేశంలో ప్రజాస్వామ్య స్థితిగతులు మార్చగల సత్తా యువతకు ఉందన్నారు. మంచి సమాజ నిర్మాణంలో యువత భాగస్వామ్యం వహించాలని ఆమె కోరారు. దేశ భవిష్యత్తును ఉన్నతంగా తీర్చిదిద్దడంలో యువత ప్రధాన పాత్ర పోషించాలని అన్నారు. డిసెంబరు 2,3 తేదీలలో ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమంను బూత్ స్థాయిలో చేపట్టడం జరుగుతుందని ఆమె వివరించారు. అక్టోబరు 27న ముసాయిదా ఓటరు జాబితాను విడుదల చేయడం జరిగిందని, ముసాయిదా ఓటరు జాబితాపై క్లైములు, అభ్యంతరాలను డిసెంబరు 9 వరకు స్వీకరించడం జరుగుతుందన్నారు. 2024 జనవరి 5న తుది జాబితా ప్రచురణ సిద్ధం అవుతుందని ఆమె స్పష్టం చేశారు. బూత్ స్థాయి అధికారులు వద్ద ఫారం - 6, ఫారం - 7, ఫారం - 8 అందుబాటులో ఉంటాయని ఆమె చెప్పారు. ఈకార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ చింతల చలపతిరావు, అధ్యాపకులు పాల్గొన్నారు.

టీమిండియాకు జై భీమ్ యూత్ బెస్ట్ విషెస్

విశాలాంధ్ర-వేపాడ: సొంత గడ్డపై 20ఏళ్ళ తర్వాత ఆస్ట్రేలియాతో వరల్డ్ కప్ ఫైనల్ లో తలపడుతున్న టీమిండియా విజేతగా నిలవాలని ఆకాంక్షిస్తూ మండల కేంద్రం వేపాడ గ్రామానికి చెందిన జై భీమ్ యూత్ బెస్ట్ విషెస్ చెబుతూ శనివారం జాతీయ జెండాలను ప్రదర్శించారు. కోట్లాది మంది ప్రజలు ఎదురుచూస్తున్న వరల్డ్ కప్ ఫైనల్ గేమ్ ను టీమిండియా సొంతం చేసుకుంటుందన్న ఆశాభావాన్ని జై భీమ్ యూత్ తో పాటు మండల మాలమహానాడు అధ్యక్షులు దేబార్కి కిరణ్ ఆకాంక్షించారు. టీమిండియా 20ఏళ్ళ తర్వాత ఆస్ట్రేలియాతో తలపడడం విజేతగా నిలవడం ఖాయమంటూ జైభీమ్ యూత్ ఆశాభావాన్ని వ్యక్తం చేసారు.

ఓటరుగా నమోదు కండి... ఎన్నికలలో ఆదర్శంగా నిలవండి

ఆర్డీవో హేమలత

విశాలాంధ్ర-పార్వతీపురం టౌన్: యువత ఓటరుగా నమోదై ఎన్నికలలో ఆదర్శంగా నిలవాలని రెవిన్యూ డివిజనల్ అధికారి మరియు ఓటరు నమోదు అధికారి కె హేమలత పిలునిచ్చారు. ఓటరు నమోదుపై శ్రీ వేంకటేశ్వర ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విద్యార్థుల అవగాహన కార్యక్రమంలో శనివారం పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 18 సంవత్సరాలు పూర్తి అయిన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదుకు అర్హులన్నారు. ప్రస్తుతం ఓటరు జాబితా సవరణ కార్యక్రమం జరుగుతుందని, 2024 జనవరి 1వ తేదీ నాటికి 18 సంవత్సరాలు పూర్తి అయిన యువత ఓటరుగా నమోదుకు అర్హులన్నారు. యువత బాధ్యతాయుతంగా ఉండాలని, ఎన్నికల ప్రక్రియలో క్రియాశీలంగా ఆలోచిం చాలని ఆమె సూచించారు. ప్రజాస్వామ్య దేశంలో ప్రజాస్వామ్య స్థితిగతులు మార్చగల సత్తా యువతకు ఉందన్నారు. మంచి సమాజ నిర్మాణంలో యువత భాగస్వామ్యం వహించాలని ఆమె కోరారు. దేశ భవిష్యత్తును ఉన్నతంగా తీర్చిదిద్దడంలో యువత ప్రధాన పాత్ర పోషించాలని అన్నారు. దేశ ప్రగతి మార్గంలో నడవాలని అందుకు మంచి నాయకత్వం, పని చేసే మనస్సు, ధైర్యం స్థైర్యం ఉండాలని ఆమె పేర్కొన్నారు. యువత ఓటు హక్కు కలిగి ఉండటం ముఖ్యమని వారే బాధ్యతాయుతమైన పౌరులను అన్నారు. భావిభారత పౌరులుగా ఉండటంలోను, తరువాతి తరాలకు మంచి భవిష్యత్తు అందించ డానికి యోచించాలని అన్నారు. అర్హత కలిగిన ప్రతీ ఒక్కరు ఓటరుగా నమోదు చేసుకోవాలని, ఓటరుగా నమోదు కాని వారికి తెలియజేయాలని చెప్పారు. డిసెంబరు 2,3 తేదీలలో ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమంను బూత్ స్థాయిలో చేపట్టడం జరుగుతుందని ఆమె వివరించారు. అక్టోబరు 27న ముసాయిదా ఓటరు జాబితాను విడుదల చేయడం జరిగిందని, ముసాయిదా ఓటరు జాబితాపై క్లైములు, అభ్యంతరాలను డిసెంబరు 9 వరకు స్వీకరించడం జరుగుతుందన్నారు. 2024 జనవరి 5న తుది జాబితా ప్రచురణ సిద్ధం అవుతుందని ఆమె స్పష్టం చేశారు. ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమం రోజుల్లో పోలింగ్ కేంద్రాలు వద్ద బూత్ స్థాయి అధికారులు ఉంటారని ఆమె పేర్కొన్నారు. బూత్ స్థాయి అధికారులు వద్ద ఫారం-6, ఫారం-7, ఫారం-8 అందుబాటులో ఉంటాయని ఆమె చెప్పారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డా చలపతి రావు, అధ్యాపకులు పాల్గొన్నారు.

పకృతి వ్యవసాయంపై మహిళలకు శిక్షణ

విశాలాంధ్ర-జామి: మండలంలోని మహిళా సమాఖ్య సభ్యులకు ప్రకృతి వ్యవసాయంపై జూమ్ మీటింగ్ ద్వారా శిక్షణ నిర్వహించారు. శనివారం స్థానిక ఐకెపి భవనంలో నిర్వహించిన జూమ్ మీటింగ్‌లో వ్యవసాయశాఖ ఇవిసి విజయ్‌కుమార్, పిఆర్ ప్రిన్సిపల్ సెక్రటరీ రాజశేఖర్ పాల్గొని ప్రకృతి వ్యవసాయంపై పలు విషయాలను అవగాహన కల్పించారు. ప్రకృతి వ్యవసాయం చేసే విదానం, ప్రభుత్వ పరంగా అందే సహాయాన్ని తెలియజేసారు. ప్రతీ ఒక్కరు ప్రకృతి వ్యసాయం పట్ల ఆసక్తి చూపా ల్సిన అవరం ఉందని వివరించారు. ఈ కార్యక్ర మంలో వ్యవసాయశాఖ రీజనల్ కోఆర్డినేటర్ హేమ సుందర్, ఎపిఎం మధుమహేష్, సిసిలు పాల్గొన్నారు.

రైతుల భూములను బడా కార్పొరేట్ కంపెనీలకు ధారాదత్తం చేసే చట్టాలకు వ్యతిరేకంగా పోరాడాలి

దుగ్గేరు లో ఆదివాసి భవన్ ను ప్రారంభించిన రైతు కూలీ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కామ్రేడ్ ఝాన్సీ

విశాలాంధ్ర-మక్కువ : మక్కువ మండలంలో దుగ్గేరు గ్రామంలో నూతనంగా నిర్మించిన ఆదివాసి భవన్ ను రైతు కూలీ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కామ్రేడ్ ఎస్. ఝాన్సీ రిబ్బన్ కటింగ్ చేసి ప్రారంభిం చారు. అనంతరం మాట్లాడుతూ ఈ భవనాన్ని పేద ప్రజలందరూ కష్టపడి తమ సొంత ఇంటిలా నిర్మించు కున్నారని ఇది దోపిడీకి గురవుతున్న గిరిజనులది, ప్రజలది అని ప్రకటించారు. ప్రజ లందరూ ఏ చైతన్యంతో అయితే ఈ భవనాన్ని నిర్మించుకున్నారో అదే చైతన్యంతో కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చే నూతన అటవీ సంరక్షణ చట్టాలు- 2023 వంటి అడవులను నాశనం చేసే చట్టాలనైన అలాగే రైతుల భూములను బడా కార్పొరేట్ కంపెనీలకు ధారాదత్తం చేసేటటువంటి చట్టాలునైన ఎదుర్కొని పోరాడాలని పిలుపిచ్చారు. ప్రారంభోత్సవం అనంతరం ఆదివాసి భవన్ నుంచి ర్యాలీగా మార్కెట్ యార్డ్ వరకు తరలివెళ్లి అక్కడ జన్ని తిరుపతి వర్ధంతి సభ రైతు కూలీ సంఘం జిల్లా అధ్యక్షులు వూయక ముత్యాలు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సభలో ముందుగా వైజాగ్ లో జరిగిన ఆదివాసి సదస్సు సంచికను, జనం పాటల పుస్తకాన్ని ఆవిష్కరించారు. అనంతరం వక్తలు ప్రసంగించారు. రైతు కూలీ సంఘం జిల్లా కార్యదర్శి దందులూరి వర్మ మాట్లా డుతూ ఆనాడు సారా వ్యతిరేక పోరాటాలు, కూలి రేట్లు పెంపుదల కోసం జరిగిన పోరాటాలు, పాలేరు సంఘంగా ఏర్పడి చేసిన పోరాటాలు, అడవిలో కట్టె కొట్టుకోవడం కోసం ఫారెస్ట్ అధికారులకు వ్యతిరేకంగా జరిగిన పోరాటాలను నేడు పదునెక్కించి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తీసుకొస్తున్న గిరిజన వ్యతిరేక ప్రజా వ్యతిరేక చట్టాలపై పోరాడాలని పిలుపునిచ్చారు. రైతు కూలీ సంఘం శ్రీకాకుళం జిల్లా కార్యదర్శి తాండ్ర అరుణ మాట్లా డుతూ "ఇప్పటివరకు మనం చేసిన పోరాటాలతోనే అంత అయిపో లేదని మనం సాధించుకున్నది కొంతేనని ఇంకా సాధించు కోవాల్సింది చాలా ఉందని గిరిజన మహిళను రాష్ట్రపతిని చేసి గిరిజనులకు వ్యతిరేకంగా చట్టాలు చేస్తున్నారని కాబట్టి ప్రజలందరూ సంఘటితంగా శ్రీకాకుళ ఉద్యమ బాటలో పయనించాలని ప్రతి ఒక్కరూ జన్ని తిరుపతి వలె అమరత్వానికి కూడా భయపడకుండా నిలబడాలని" అన్నారు. ఏఐఎఫ్టీ యూన్యూ నాయకులు బెహరా శంకర్రావు మాట్లాడుతూ "నక్సల్బరి, శ్రీకాకుళం, కొండమదులు ఉద్యమ ఒరవడిలో భాగంగా దుగ్గేరు పోరాటం నిర్మించబడిందని ఈ పోరాటం భూమి కోసం, భుక్తి కోసం, పీడిత ప్రజల విముక్తి కోసం జరిగిన పోరాటమని కొనియాడారు. ఈ మీటింగ్ కు రైతు కూలీ సంఘం నాయకులు కొండ మొదలు పంచాయితీ ప్రెసిడెంట్ వి.విజయ, అలాగే పి. శ్రీను నాయుడు, ఎం.భాస్కర్‌రావు పి.అసిరి గిరిజన సంఘం నాయకులు ఎమ్.చెంచు చుట్టుపక్కల గ్రామాల పెద్దలు, వివిధ ప్రజా సంఘం నాయకులు పాల్గొన్నారు.

దున్నపోతు మీద వర్షం పడిన చందంగా ప్రభుత్వ తీరు

- ఇలాంటి రహదారులపై ఎలా ప్రయాణించగలం?
- టీడీపీ జిల్లా అధ్యక్షులు కిమిడి నాగార్జున
- రహదారుల దుస్థితిపై నిరసన

విశాలాంధ్ర-చీపురుపల్లి : రాష్ట్రంలో రహదారులన్నీ దీనావస్థలో ఉన్నాయని.. మౌలిక సదుపాయాల కల్పనలో జగన్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని విజయనగరం జిల్లా టిడిపి అధ్యక్షులు కిమిడి నాగార్జున విమర్శించారు. నాలుగన్నరేళ్లలో ఎన్ని పోరాటాలు చేసినా దున్నపోతు మీద వర్షం పడినట్లే ఏ మాత్రమూ చలనం లేదని విమర్శించారు. రాష్ట్రవ్యాప్త పిలుపులో భాగంగా టీడీపీ - జనసేన ఆధ్వర్యంలో శనివారం గరివిడి - గర్భాం మార్గం లో అధ్వాన స్థితిలో ఉన్న రహదారులు వద్ద నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రహదారుల సమస్య వల్ల తాము ఎదుర్కొంటున్న ఇబ్బందులను స్థానికులు వారికి వివరించారు. తరచూ వాహనాలు పాడవుతున్నాయని చెప్పారు. ఈ రహదారిపై ప్రయాణం నరకప్రాయంగా ఉందన్నారు. దీనికి తోడు ఎర్రమట్టి వల్ల ధూళి ఎగిరి ఇళ్లలో ఆహార పదార్థాలు మీద పడుతోందన్నారు. అనంతరం నాగార్జున మీడియాతో మాట్లాడుతూ.. ఇలాంటి రోడ్ల మీద ప్రజలు ఏ విధంగా రాకపోకలు సాగించగలరని.. గర్భిణులు ఎలా వెళ్లగలరని ప్రశ్నించారు. "ఇన్ని అప్పులు తెస్తున్నారు.. అందులో వెయ్యి, రెండు వేల కోట్ల రూపాయలను ఉపయోగించి రహదారులను బాగు చేయలేరా? అవి కూడా మీ జేబుల్లోకి వెళ్లిపోవాలా?" అని విమర్శించారు. ఎంతసేపూ మద్యం రేట్లు పెంచు కున్నామా? దొంగ మద్యం అమ్మామా? వాటి ద్వారా డబ్బులు జేబులో వేసుకు న్నామా? ఇదే వారికి కావాల్సిందని అన్నారు. ప్రజలు మీద ఈ ప్రభుత్వానికి శ్రద్ధ లేదన్నారు. ప్రభుత్వ వైఫల్యాలను, అసమర్థతను ప్రజలకు వివరిస్తామని చెప్పారు. రాబోయే ఎన్నికల్లో టీడీపీ - జనసేన కూటమిదే విజయమని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో విసినిగిరి శ్రీనివాస రావు, పైల బలరాం, వెన్నె సన్యాసి నాయుడు, దన్నాన రామ చంద్రుడు, సారేపాక సురేష్ బాబు, బలగం వెంకట రావు, పెద్ది వెంకటేష్, రౌతు కృష్ణ వేణి, యడ్ల సంతోష్, తుమ్మగంటి సూరినాయుడు, సిగ తవిటి నాయుడు, యజ్జిపరపు సత్యం, తూట శ్రీను, సత్తిరాజు, వైగాల సత్యం, దుక్క రామకృష్ణ, శీరపు శ్రీను, బుజ్జి సూరిబాబు తదితరులు పాల్గొన్నారు

రోడ్లు అధ్వానం.. ప్రయాణం నరకం...

జనసేన నేత గురాన అయ్యలు

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : మండలంలోని పలు గ్రామాల మధ్య ఉన్న అంతర్గత రహదారులు అధ్వా నంగా తయారయ్యాయని జనసేన నేత గురాన అయ్యలు ఆరోపించారు. రహదారుల దుస్థితిపై డిజిటల్ క్యాంపెయిన్ లో భాగంగా సుంకరిపేట, దుప్పాడ చిల్లపేట రోడ్ల దుస్థితిని పరిశీలించారు. గుంతల ఆంధ్రప్రదేశ్‌కి దారేది పేరుతో నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా అయ్యలు మాట్లాడుతూ ప్రజలు గోతులు పడ్డ రోడ్ల వల్ల తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, తక్షణమే రోడ్లకు మరమ్మతులు చేయించి అవసరమైన చోట కొత్త రోడ్ల నిర్మాణం చేపట్టవలసిందిగా కోరుతున్నామన్నారు. పాడపోతున్న రోడ్లపై మరమ్మత్తులు చేయరా అంటూ పాలకులు, అధికారుల వైఖరిని తప్పుపట్టారు. ప్రమాదాలు జరిగితే కానీ స్పందించరా అంటూ ప్రశ్నించారు. వైకాపా పాలకులు కళ్ళకు గంతలు కట్టుకున్నారని, వాళ్లకు రోడ్లపై పడిన గుంతలు కనిపించడం లేదని విమర్శించారు. ప్రజావంచక ప్రభుత్వాన్ని సాగనంపుతామన్నారు. కార్యక్రమంలో జనసేన నేతలు కాటం అశ్విని, పితాల లక్ష్మీ, దుప్పాడ జ్యోతి, టి.రామకృష్ణ, ఏంటి రాజేష్, ఎల్.రవితేజ, అడబాల వేంకటేష్, దుప్పాడ నరేష్, ఎమ్.పవన్ కుమార్, అభిలాష్, పృథ్వీ భార్గవ్, కె.సాయి, కంది సురేష్ కుమార్, మధు తదితరులు పాల్గొన్నారు.

గుంతల ఆంధ్రప్రదేశ్ కు దారేది.?

కార్యక్రమాన్ని ఉమ్మడిగా చేపట్టిన టీడీపీ, జనసేన

కొత్తవలస: తెలుగుదేశం, జనసేన రాష్ట్ర పార్టీ అధిష్టాన ఆదేశాల మేరకు కొత్తవలస మండల కేంద్రంలో నాల్గు రోడ్ల జంక్షన్ లో గుంతల ఆంధ్రప్రదేశ్ కు దారేది?" కార్యక్రమంలో భాగంగా టీడీపీ ఇంఛార్జ్, మాజీ ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి మరియు జనసేన పార్టీ నియోజకవర్గ ఇంఛార్జ్ ఒబ్బిన సత్యనారాయణ సంయుక్త సారథ్యంలో " రోడ్లపైన మోకాలు మీద నిలబడి నిరసనలు చేపట్టారు . ఈ సందర్భంగా లలిత కుమారి మాట్లాడుతూ రాష్ట్రంలో రాక్షస పాలన సాగుతోందని, వొచ్చే ఎన్నికల్లో ప్రజలు తగిన బుద్ధి చెప్పాలని అన్నారు. ప్రభుత్వానికి, ముఖ్యమంత్రికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఆంధ్ర రాష్ట్రానికి ఇతర రాష్ట్రాల వాళ్ళు పెట్టిన పేరు 'గుంతల ఆంధ్రప్రదేశ్'. కానీ కళ్ళకు గంతలు కట్టుకున్న వైసీపీ ప్రజాప్రతినిధులకు రహదారుల దుస్థితి, రోడ్లపై గుంతలు కనిపించడం లేదని ఎద్దేవా చేశారు. శృంగవరపుకోట నియోజకవర్గంలో అధ్వాన్నస్థితిలో ఉన్న రోడ్లపై ప్రయాణం నరకంగా మారిందని అందుకే నియోగాజకవర్గంలో ఉన్న వైసీపీ ప్రజా ప్రతినిధులకు కళ్ళు తెరిపించేవిధంగా ఈ కార్యక్రమాన్ని 18, 19 తేదీలలో రెండు రోజుల పాటు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అస్తవ్యస్త రహదారులు రోడ్ల పరిస్థితి వలన అధిక సంఖ్యలో రోడ్ల ప్రమాదాలు జరుగు తున్నాయని, ప్రభుత్వానికి చిత్తసిద్ధి ఉంటే రోడ్లపై గుంతలను వెంటనే పూడ్చాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర టీడీపీ కార్యనిర్వాహక కార్యదర్శి కోళ్ల బాలాజీ అప్పల రాంప్రసాద్, క్లస్టర్ ఇంఛార్జ్, ఎల్.కోట మాజీ జడ్పీటీసీ కరెడ్ల ఈశ్వరరావు, కొత్తవలస మండల పార్టీ ఉపాధ్యక్షులు ఎల్లపు సూరిబాబు, ప్రధాన కార్యదర్శి కనకాల శివ, రాష్ట్ర అయ్యారక సాధికార సమితి కన్వీనర్ బంగారు రమేష్, విశాఖ టీడీపీ పార్లమెంటరీ బీసీ సెల్ ఉపాధ్యక్షులు బొబ్బిలి అప్పారావు మాస్టర్, పార్లమెంటరీ తెలుగురైతు అధ్యక్షులు తిక్కాన చినదేముడు, లెంక శ్రీను, వెలమ సాధికార సమితి కన్వీనర్ లాలం అర్జునరావు, విశాఖ టీడీపీ పార్లమెంటరీ కార్యనిర్వాహక కార్యదర్శి నక్కరాజు చినరాము, తదితరులు పాల్గొన్నారు.

కురుపాం: తెలుగుదేశం, జనసేన పార్టీ సంయుక్తంగా "గుంతలు ఆంధ్ర ప్రదేశ్"కు దారేది అనే కార్యక్రమం కురుపాం నియోజకవర్గంలో నిర్వహించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ఎక్కడ చూసిన ప్రధాన రహదారులు అన్ని గుంతలు మయమై పోయాయని, నిత్యం ప్రమాదాల్లో ప్రజలు ప్రాణాలు కోల్పో తున్న రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ,నాలుగున్నర ఏళ్ళు లో రహదారి నిర్మాణం బటన్ నొక్కలేదని విమర్శించారు. కార్యక్రమంలో తెలుగుదేశం జనసేన పార్టీ నాయకులు మండల కన్వీనర్ కొండయ్య గారు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కోలా రంజిత్ ,వంశీ , నందివాడ కృష్ణ బాబు రామరాజు , కర్రీ శ్రీను , చంటి .త్రినాథ .రాజేష్ ,గవర రయ్య , విజేయ్ .జనసేన నాయకులు ప్రజలు మరియు నాయకులు పాల్గొన్నారు

పార్వతీపురం: జిల్లాలో, నియోజకవర్గంలో రోడ్లు పరిస్థితి ఏంతో అధ్వానంగా తయారైందని తెలుగుదేశం పార్టీ ఇంచార్జి బోనెల విజయచంద్ర, మాజీ ఎమ్మెల్సీ జగదీష్, మాజీ ఎమ్మెల్యే బొబ్బిలి చిరంజీవిలు, జనసేన నియోజక వర్గ సమన్వయ కర్త అదాడ మోహనరావులు తెలిపారు. శనివారం స్థానిక వెంకమ్మపేట గోలీలు కూడలి వద్ద గతుకుల రోడ్డుపై నిరసన కార్యక్రమం చేపట్టారు. కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ ద్వారపురెడ్డి శ్రీదేవి, గొట్టాపువెంకటనాయుడు, పట్టణ అధ్యక్షుడు గుంట్రెడ్డి రవికుమార్ మండల అధ్యక్షులు బోనుదేవీచంద్రమౌళి, ప్రధానకార్యదర్శి గౌరజానచంద్రమౌళీ బార్నాలసీతారాం, కోరాడనారా యణరావు, అక్కేనశివ, అమరాపు రామక్రృష్ణ జనసేన నాయకులు పాల్గొన్నారు.

సీతానగరం: నియోజకవర్గంలో, మండలంలో రోడ్లు పరిస్థితి ఏంతో అధ్వానంగా తయారైందని టీడీపీ, జనసేన నాయకులు ఆవేధన వ్యక్తం చేశారు. శనివారం జోగమ్మపేట-ఇప్పలవలస గతుకులరోడ్డుపై నిరసన కార్యక్రమం చేపట్టారు. ప్రభుత్వ తీరుపై వారు నినాదాలు చేశారు. కార్యక్రమంలో టీడీపీ, జనసేన నాయకులు రౌతు వేణు గోపాల్, లక్ష్మణ, శంకరరావు, సింహాచలం నాయుడు, సబ్బాన శ్రీను, బుడితి శ్రీను, సూర్యనారాయణ, సత్యనారాయణ పాల్గొన్నారు.

విద్యార్థులకు పలు రకాల పోటీలు



విశాలాంధ్ర-గజపతినగరం : గజపతినగరం శాఖా గ్రంధాలయం ఆవరణలో శనివారం గ్రంథాలయ అధికారి యజ్జల స్వప్న ఆధ్వర్యంలో పలు రకాల పోటీలు నిర్వహించారు. గ్రంథాలయ వారోత్సవాలు లో భాగంగా విద్యార్థులకు క్విజ్ వ్యక్తత్వ పోటీలు నిర్వహించారు ఈ రకమైన పోటీలు ద్వారా విద్యార్థులకు నైపుణ్యం పెరుగుతుందని అన్నారు అనంతరం విజేతలకు బహుమతి ప్రధానం చేశారు. కార్యక్రమంలో పలువురు ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

తిమిడి జెడ్పీ హైస్కూల్లో బోరుబావి పనులకు శంఖుస్థాపన పూజలు

విశాలాంధ్ర-శృంగవరపుకోట: ఎస్.కోట మండలం, తిమిడి గ్రామంలో గల జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో గ్రామ పంచాయితీ నుండి 15వ ఆర్థికసంఘం నిధులు రూ. 1లక్ష అంచనా విలువతో మంచినీటి సదుపాయం కల్పంచే పనిలో భాగంగా శనివారం బోరుబావి తవ్వకం పనులకు ఎంపీపీ ఎస్. సోమేశ్వరరావు, వైస్ ఎంపీపీ ఇందుకూరి సుధారాజు శంఖుస్థాపన పూజలు చేశారు. అనంతరం పాఠశాలను సందర్శించారు. విద్యార్థులతో మాట్లాడి వారికి బోధన అందుతున్న తీరును, మధ్యాహ్న భోజన సదుపాయం కల్పిస్తున్న తీరును అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ ఒబ్బిన త్రినాదమ్మ, ఎం.పి.టి.సి పదాల ధర్మారావు, పాఠశాల కమిటీ చైర్మన్ వెంకటరావు, వశి మాజీ సర్పంచ్ కె.వెంకటరావు, నాయకులు సతీష్, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

లోక్ అదాలత్ ను విజయవంతం చేయాలి

విశాలాంధ్ర-గజపతినగరం: జాతీయ లోక్ అదాలత్ ను విజయవంతం చేయాలని గజపతినగరం కోర్టు న్యాయమూర్తి బి కనక లక్ష్మి అన్నారు శనివారం గజపతినగరం కోర్టు ఆవరణలో పోలీసులు న్యాయ వాదులతో అదాలత్ పై సమావేశం నిర్వహించారు డిసెంబర్ 9న జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమం జరుగుతోందని కక్షిదారుల్లో అవగాహన పెంపొందించి ఎక్కువ కేసులు రాజీ అయ్యేలా కృషి చేయాలన్నారు.

పాఠశాలకు కుర్చీలు బెంచీలు వితరణ

విశాలాంధ్ర-గజపతినగరం : మండలంలోని పురిటిపెంట గ్రామంలో గల రెగ్యులర్ పాఠశాల కు గుమ్మ వెంకట సన్యాసిరావు అన్నపూర్ణ కుమారులు సీతారామమూర్తి మాజీ సర్పంచ్ గుమ్మ శ్రీనివాసరావు లక్ష్మీనారాయణ రావులు తల్లిదండ్రుల జ్ఞాపకార్థం శనివారం ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు కొర్రాయి చంద్రశేఖర రావుకు 8 బెంచీలు నాలుగు కుర్చీలు బహుకరించారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సర్వదేవుడు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక

విశాలాంధ్ర-చీపురుపల్లి :శనివారం ఫైర్ స్టేషన్ వద్ద జరిగిన జిల్లా స్థాయి సీనియర్ టెన్ని కాయిట్ మెన్ అండ్ ఉమెన్ పోటీలలో బాలికల విభాగంలో ఆర్ మౌనిక పిరేణుక జి శ్రావణి ఎం ప్రవళిక జి హైమ పురుషుల విభాగంలో డి ధనుస్సు నాయుడు ఎస్ విజయ్ కుమార్ ది ఉపేంద్ర ఎన్ రాహుల్ కే జస్వంత్. శ్రీకాకుళం జిల్లాలో జరగనున్న రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఫైర్ స్టేషన్ ఎస్ఎఫ్ఓ డి హేంసుంద్రావు సారధ్యంలో ఎంపికలు జరిగింది. క్రీడాకారులకి కావలసిన టిఫిన్ లంచ్ వసతులు విజయనగరం జిల్లా కబాడీ అసోసియేషన్ సెక్రటరీ శ్రీమతి కోరాడ ప్రభావతి సమకూర్చారు ఈ కార్యక్రమంలో చీపురుపల్లి ఫైర్ స్టేషన్ సిబ్బంది, విజయనగరం టెన్ని కోయిట్ అసోసియేషన్ సభ్యులు ఎం రామారావు సిహెచ్ సత్యనారాయణ ఎం తిరుపతి బాబు ఎం రామకృష్ణ పాల్గొనడం జరిగింది.

కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న ఉచిత బియ్యం రేషన్ వ్యాన్ పై మోడీ బొమ్మ ఉండాల్సిందే

విశాలాంధ్ర-విజయనగరం టౌన్: కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న ఉచిత బియ్యం రేషన్ వ్యాన్ పై ఖచ్చితంగా నరేంద్ర మోడీ బొమ్మ ఉండాల్సిందేనని భారతీయ జనతా పార్టీ యువ మోర్చా అధ్యక్షులు పిల్ల నవీన్ కుమార్ అన్నారు శనివారం స్థానిక జిల్లా భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలకు ఎన్నో సంక్షేమ పథకాల్లో భాగంగా రాష్ట్ర ప్రజలకు ఉచిత బియ్యం ఇస్తున్న నరేంద్ర మోడీ బొమ్మ ప్రతీ రేషన్ వ్యాన్‌పై ఉండాల్సిందేనన్నారు. డిసెంబర్ 2వ తేదీ లోగా రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం కచ్చితంగా ప్రతి వానిపై నరేంద్ర మోడీ బొమ్మ అంటించాలన్నారు లేకుంటే జిల్లాలో ఉన్న ప్రతి రేషన్ వ్యాన్ పై నరేంద్ర మోడీ బొమ్మ తమ సైనికులు అంటిస్తారు అన్నారు. కార్యక్రమం లో జిల్లా ప్రధాన కార్యదర్శి మన్నె శ్యామ్, జిల్లా సెక్రెటరీ పల్లి రాంబాబు , జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ మజ్జి రామారావు పాల్గొన్నారు.

వెలమ సామాజిక వర్గాన్ని బీసీ ఏ లోకి మార్చాలి

విశాలాంధ్ర-వేపాడ : వెలమలు ఐక్యత కోసం ఆర్థిక సామాజిక రంగాల్లో అభివృద్ధిని లక్ష్యంగా చేసుకొని జరుగుతున్న అన్యాయం నేపథ్యంలో వెలమ సామాజికవర్గాన్ని బీసీ డి జాబితానుంచి తొలగించి బీసీ ఏ లో చేర్చాలని వెలమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు లగుడు గోవిందరావు డిమాండ్ చేసారు. శనివారం వేపాడ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అన్నివిధాలా వెలమ సామాజిక వర్గానికి జరుగుతున్న అన్యాయాన్ని సరిదిద్దాల్సిన తరుణం నేడు ఆసన్నమయిందన్నారు. అలాగే వెలమ సామాజిక భవనాలకు అన్ని జిల్లాల్లో స్థలాలు కేటాయించాలని, అన్ని రాజకీయ పార్టీలు త్వరలో జరగబోయే ఎన్నికల్లో వెలమలకు ప్రాధాన్యత కల్పించి అధిక శాతం సీట్లు సీట్లు కేటాయించాలన్నారు. అలాగే వెలమ నిరుద్యోగులకు ఉపాధి ఉద్యోగ అవకాశాలు కల్పించాలన్న ప్రధానమైన డిమాండ్లతో ఈనెల 26న విశాఖపట్నం వేదికగా జరగబోయే వెలమ గర్జన కార్యక్రమాన్ని వచ్చే ఏడాది జనవరి 7వ తేదికి వాయిదా వేయడం జరిగిందన్నారు. తెలంగాణ ప్రాంతంలో ఎన్నికల నేపథ్యంలో ఆ రాష్ట్రానికి చెందిన రాజకీయ నాయకులు, మేధావులు, ప్రజలు కోరిన మేరకు వెలమ గర్జన కార్యక్రమాన్ని వాయిదా వేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో రాజకీయాలకు అతీతంగా పాల్గొని మద్దతు ఇచ్చి పాల్గొనాలని వెలమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు లగుడు గోవిందరావు విజ్ఞప్తి చేసారు.

అగ్ని బాధితులకు అండగా టీడీపీ యువనేత గొంప క్రిష్ణ

-ముగ్గురికి రూ.15వేలు అందజేత -నల్లబిల్లి గ్రామస్తుల హర్షం

విశాలాంధ్ర-వేపాడ: ప్రజల కష్టసుఖాలను తెలుసుకొని వారికి అండగా నిలిచేవాడే నిజమైన నాయకుడిగా గుర్తింపు లభిస్తుంది. కేవలం ఎన్నికలను దృష్టిలో పెట్టుకొనే కాకుండా అధికారంలో ఉన్నా లేకున్నా ప్రజలతో మమేకం కాగలగాలి. చిన్నపాటి అవసరాల్లో కూడా నేనున్నానంటూ ముందుకు రాగలగాలి. అధికారంలో లేకున్నా ఎమ్మెల్యే టికెట్ వస్తుందో లేదో స్పష్టత లేకున్నా సుమారు ఏడాది కాలంగా నియోజకవర్గం ప్రజలతో మమేకమై సేవలందిస్తున్న టీడీపీ యువ నేత, పార్టీ రాష్ట్ర కార్యదర్శి గొంప క్రిష్ణ పని తీరు అందరినీ ఆకర్షిస్తుందని చెప్పవచ్చు. నియోజకవర్గంలో ఇప్పటికే అనేక సేవా కార్యక్రమాలు చేపట్టి ప్రజల మన్ననలు అందుకుంటున్న గొంప క్రిష్ణ తాజాగా మండలంలోని నల్లబిల్లి గ్రామంలో శనివారం సందర్శించి అగ్నిప్రమాద బాదితుల కష్టసుఖాలను తెలుసుకొని ఆర్థిక సహకారం అందించడం సర్వత్రా హర్షణీయం. గ్రామానికి చెందిన తెడ్డి లక్ష్మి ఇల్లు విద్యుత్ షార్ట్ సర్క్యూట్ వల్ల ఇల్లు పూర్తిగా కాలిపోవడమే కాకుండా చదువుకున్న సర్టిఫికెట్లు కూడా కాలిపోయిన విషయాన్ని తెలుసుకున్న టీడీపీ యువనేత క్రిష్ణ రూ.5వేలు నగదును అందించడమే కాకుండా కాలిపోయిన సర్టిఫికెట్లు తిరిగి పొందదానికి సహకరిస్తానని భరోసా ఇచ్చారు. అలాగే గ్రామానికి చెందిన గొర్లె కోటయ్య అగ్ని ప్రమాదంలో మృతి చెందగా ఆ కుటుంబాన్ని పరామర్శించి మృతుని భార్య గౌరికి రూ.5వేల రూపాయల ఆర్థిక సాయాన్ని అందించారు. అలాగే గ్రామంలో గల శ్రీ విఘ్నేశ్వర ఆలయం అభివృద్ధికి తన వంతు సాయంగా రూ.5వేల రూపాయలను కమిటీకి అందజేశారు. టీడీపీ యువనేత గొంప క్రిష్ణ బాధితులకు ఇతోధికంగా సాయపడడం పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేసారు. ఈ కార్యక్రమాలలో మండల పార్టీ అధ్యక్షులు గొంప వెంకటరావు, నియోజకవర్గం మహిళా అధ్యక్షురాలు గుమ్మడి భారతి, మండల తెలుగు యువత అధ్యక్షులు ముక్కా రామకృష్ణ, టీడీపీ నాయకులు గొర్లె నాగరాజు, రంధి ఈశ్వరప్రసాద్, బోజంకి నారాయణరావు, రంధి నరసింహనాయుడు,శిరికి రమణ,తాడి కృష్ణ, పల్లి ధనుంజయ్, గుమ్మడి రాంబాబు, కండిపల్లి రమేష్, గొంప సూర్యనారాయణ, గొంప సంతోష్, వంటాకు సముద్రం, గ్రామ పెద్దలు ప్రజలు పాల్గొన్నారు.

ధాన్యపు కొనుగోళ్లు లో రైతులు నాణ్యతా ప్రమాణాలను పాటించాలి

విశాలాంధ్ర-పాచిపెంట: ప్రభుత్వం నిర్దేశించిన నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలకు పంపించాల్సిన ధాన్యాన్ని రైతులు సిద్ధం చేసుకుని ఉంచాలని నమూనాల సేకరణకు కొనుగోలు సిబ్బంది రైతు వద్దకే వచ్చి నమూనాల సేకరణ చేపడతారని తద్వారా ధాన్యపు కొను గోళ్లు జరుగుతాయని వ్యవసాయ అధికారి కే తిరుపతి రావు అన్నారు స్థానిక వ్యవసాయ కార్యాలయంలో కొనుగోలు సిబ్బందికి మరియు గ్రామ వ్యవసాయ సహాయకులకు సివిల్ సప్లై సాంకేతిక శిక్షకురాలు తులసి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రెండవ స్థాయి ధాన్య కొనుగోలు శిక్షణ కార్యక్రమంలో మాట్లాడుతూ గ్రామాలలో ధాన్యము కొనుగోలు విషయమై రైతులకు విస్తృతంగా తెలియపరచాలని రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని కావలసినన్ని గోనె సంచులు ఇప్పటికే కొనుగోలు కేంద్రాల వద్ద సిద్ధంగా ఉంచారని తెలిపారు ఈ కార్యక్రమంలో సివిల్ సప్లై శిక్షకురాలు తులసి మాట్లాడుతూ ధాన్యపు తేమ శాతం 17% లోపల ఉండాలని మట్టి పిల్లలు రాళ్లు ఒక్క శాతం లోపల ఉండాలని తాలగింజలు చెత్త ఒక్క శాతం లోపల మాత్రమే ఉండాలని చెడిపోయిన రంగు మారిన పురుగుతున్న ధాన్యము గింజలు ఐదు శాతానికి మించి ఉండకూడదని అపరిపక్వ వంకర తిరిగిన మరియు ముడుచుకుపోయిన గింజలు మూడు శాతం లోపల ఉండాలని గ్రేడ్ ఏ రకంలో కేలీలు ఆరు శాతం లోపల మాత్రమే ఉండాలని రైతులకు ఈ విషయమై తెలియ జేయాలని కోరారు టెక్నికల్ అసిస్టెంట్ హేమంత్ ఫేమస్ శాతం యంత్రాల పనితీరుపై శిక్షణ ఇచ్చారు టీసీఎస్ నుండి వచ్చిన ఆనంద్ కొనుగోలు సిబ్బందికి గోనెసంచులు ఎంట్రీ

ప్రభుత్వ సంక్షేమ పథకాల పట్ల పేదల్లో హర్షాతిరేకాలు

- ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు

- శనివారం కావడంతో పాదరక్షలు లేకుండా రఘురాజు పాదయాత్ర

విశాలాంధ్ర-శృంగవరపుకోట: ప్రభుత్వ సంక్షేమ పథకాలపట్ల పేదల్లో హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయని ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు అన్నారు. సి.ఎం. జగన్మోహన్ రెడ్డి మరోసారి ముఖ్యమంత్రి కావాలని దృఢమైన సంకల్పముతో ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు తిరుపతి తిరుమలలోని శ్రీవెంకటేశ్వర స్వామి దర్శనార్థం చేపట్టిన 'జయహో జగనన్న పాదయాత్ర'లో భాగంగా 11వ రోజు ప్రత్తిపాడు నియోజక వర్గం ఏలేశ్వరం మండలం, ధర్మవరం గ్రామం వద్దగల వెంకటసూర్య ధాబా %ఊ% రెస్టారెంట్ వద్దనుండి ఎస్.హెచ్.ఏ.ఐ కార్యాలయం దాటిన తరువాత పెద్దలగుడి దరి వరకు కొనసాగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ రఘురాజు మాట్లాడుతూ సీఎం జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చిన కొద్ది కాలానికి కరోనా వంటి విపత్తు వచ్చినా ధీటుగా ఎదుర్కొని ఉచిత వైద్యం అందించడం ద్వారా దేశంలోని పలు రాష్ట్రాలకు ఆదర్శంగా నిలిచిన విషయం గుర్తు చేశారు. పార్టీలకతీతంగా అర్హులైన వారందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతున్నాయని, గత ప్రభుత్వంలో జన్మభూమి కమిటీలు, పెద్దల చుట్టూ కాళ్ళరిగేలా తిరిగేవారన్నారు. ఆ తేదాయే మళ్లీ సీఎంగా జగన్మోహన్ రెడ్డిని రెండోసారి ప్రజలు గెలిపించబోతున్నారని, నా సంకల్పం కూడా సీఎంగా జగన్మోహన్ రెడ్డి రెండోసారి కావాలన్న దృఢ నిశ్చయంతో 820కిలోమీటర్లు పాదయాత్ర చేపట్టి మా ఇంటి ఇలవేల్పు అయిన శ్రీవెంకటేశ్వర స్వామిని ప్రార్థిస్తున్నామని స్పష్టం చేశారు.

ఎమ్మెల్సీ రఘురాజుకి విజయనగరం ఎమ్మెల్సీ

డా.పి.వి.వి.సూర్యనారాయణ రాజు (సురేష్ బాబు) సంఘీభావం..

సీఎం జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం మళ్ళీ రెండోసారి ఎన్నిక కావాలన్న దృఢ సంకల్పంతో ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు చేస్తున్న పాదయాత్రకు ఎమ్మెల్సీ పీవీవీ సూర్యనారాయణ రాజు సంఘీభావం తెలియజేసి శుభాకాంక్షలు తెలియజేసారు. ఎమ్మెల్సీ రఘురాజుని శాలువాతో సత్కరించి పాదయాత్రలో పాల్గొన్నారు. అలాగే ఎమ్మెల్సీ రఘురాజుకి కిర్లంపూడి మండలం సోమవరం గ్రామపంచాయితీ సర్పంచ్ శ్రీనివాస్, నాయకులు ప్రసన్నకుమార్, లోక్సత్త రాష్ట్ర నేత భీశెట్టి బాబ్జీ, రాష్ట్ర యాదవసంక్షేమ సమితి అధ్యక్షులు ఇసరపు శేఖర్ యాదవ్ తదితరులు కలిసి శుభాకాంక్షలు తెలియజేసి, పాదయాత్రకు సంఘీభావం తెలియ జేసారు. శనివారం మధ్యాహ్న భోజన విరామ సమయంలో శ్రీకాకుళం జిల్లా టెక్కలి నుండి తిరుమలకు పాదయాత్ర చేస్తున్న జిల్లా పార్టీ ప్రధాన కార్యదర్శి గద్దిబోయిన గురునాథ్, నాయకులు గద్దిబోయిన కుమార్, కర్రి జగదీష్, పిట్టా పాపారావు, కర్రి నవీన్ తదితరులు ఎమ్మెల్సీ రఘురాజుని కలిసి సత్కరించి, పాదయాత్రకు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భముగా ఎమ్మెల్సీ వారితో మాట్లాడుతూ . . . పార్టీకోసం పాదయాత్ర చేపట్టడం చాలా హర్షనీయమని, సాధారణస్థాయి పార్టీ నాయకులు జగనన్న సి.ఎం. కావడం కోసం పాదయాత్ర చేయడం చాలా గొప్పవిషయమని పేర్కొంటూ వారిని అభినందించారు. ఇదిలావుండగా రఘురాజు చేస్తున్న పాదయాత్రలో ఎస్.కోట నియోజకవర్గము నుండి పలువురు ప్రజా ప్రతినిధులు, పార్టీ మండల అధ్యక్షులు, మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రణాళిక బద్ధంగా ముందుకు సాగాలి

విశాలాంధ్ర-విజయనగరం : భవిష్యత్తులో ఉత్తమ ఫలితాలు సాధించాలంటే ప్రణాళిక బద్దంగా ముందుకు సాగాలని జనవిజ్ఞాన వేదిక జాతీయ విద్యా విభాగం కన్వీనర్ డాక్టర్ ఏవి రాజశేఖర్ తెలిపారు. జిల్లా గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా శనివారం గురజాడ స్మారక జిల్లా కేంద్ర గ్రంథాలయంలో విద్యార్థులు చదవడంలో మెలకువలు అన్న అంశంపై సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ రాజశేఖర్ మాట్లాడుతూ భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించాలంటే మార్కులు ఒక్కటే కొలమానం కాదని, ప్రతిభ ముఖ్యమని పేర్కొన్నారు. ఈ పోటీ ప్రపంచంలో విజయం సాధించాలంటే విజయం సాధించాలంటే మొక్కవోని ధైర్యంతో,పట్టుదలతో ప్రణాళిక ప్రకారం చదివితే మంచి ఫలితాలను పొందవచ్చు అన్నారు.జన విజ్ఞాన వేదిక జిల్లా అధ్యక్షుడు ఎరుకొండ ఆనంద్ మాట్లాడుతూ ఓటమిని గెలుపుకి నాందిగా తీసుకొని ముందుకు నడవాలని సూచించారు. పట్టుదలతో చదివితే సాధించలేనిది అంటూ ఉండదని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జనవిజ్ఞాన వేదిక పట్టణ అధ్యక్షుడు షణ్ముఖరావు, జిల్లా కమిటీ సభ్యులు గెద్ద చిరంజీవి, సీరాపు శ్రీనివాసరావు, సూర్యనారాయణ, గ్రంథాలయ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

70వ అఖిలభారత సహకార వారోత్సవాలు

విశాలాంధ్ర -గజపతినగరం: గణపతినగరం కో-ఆపరేటివ్ సొసైటీలో 70వ అఖిలభారత సహకార వారోత్సవాల్లో భాగంగా శనివారం జిల్లా సహకార బ్యాంక్ ఆదేశానుసారం సొసైటీ చైర్మన్ కరణం ఆదినారాయణ అధ్యక్షతన కార్యక్రమం జరిగింది మొదటగా చైర్మన్ సొసైటీ సిబ్బంది జ్యోతి ప్రజ్వలన చేసి జెండా వందనం గావించారు అనంతరం సమావేశంలో సబ్ డివిజన్ సహకార అధికారి ఎం వాణి శైలజ మాట్లాడుతూ సహకార రంగానికి సంబంధించి ప్రభుత్వ ప్రైవేట్ సంస్థల సహకార వారోత్సవాలు గుర్చి తెలపడం జరిగింది ఈ సహకార వారోత్సవాలు నవంబర్ 14 నుండి 20వ తేదీ వరకు జరుగుతాయని అన్ని రాష్ట్రాల్లో సహకార రంగంలోని అద్దతలు గుర్చి వివరించారు కన్యాకుమారి వరకు ఈ సహకార సంఘం పనిచేస్తుందని ఆమె అన్నారు అనంతరం వ్యవసాయ సలహా మండలి చైర్మన్ సామంతుల పైడిరాజు మాట్లాడుతూ సహకార రంగంలో రైతులకు ఎంతో మేలు జరుగుతుందని అన్నారు ఈ కార్యక్రమంలో సీఈవో డి నారాయణరావు బ్యాంక్ మేనేజర్ మేనేజర్ మరియు సిబ్బంది పలువురు రైతులు పాల్గొన్నారు.

మండలంలోశిశు ఆరోగ్య కార్యక్రమాలను పక్కగా నిర్వహించాలి

విశాలాంధ్ర-మక్కువ: మండలంలోశిశు ఆరోగ్య కార్యక్రమాలను పక్కగా నిర్వహించి, వారి ఆరోగ్య వృద్ధికి కృషి చేయాలని జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి(డిఐఓ) డాక్టర్ టి. జగన్మోహనరావు సూచించారు. ఈ మేరకు ఆయన మండలంలో మక్కువ, శంబర ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు (పిహెచ్సి), వాటి పరిధిలో గ్రామాలను శనివారం సందర్శించారు. ఐదేళ్ళ లోపు పిల్లలకు సంబందించిన ఆరోగ్య కార్యక్రమాలను వైద్య,అంగన్వాడీ సిబ్బంది సమన్వయంతో నిర్వహించాలన్నారు. కన్నంపేట,శంబర గ్రామాల అంగన్వాడీ కేంద్రాల్లో పిల్లలు,తల్లిదండ్రులకు నిర్వహించిన న్యుమోనియా తదితర శ్వాస సంబంధమైన వ్యాదుల నియంత్రణకు సంబందించిన సాన్స్ కార్యక్రమంలో ఆయన పాల్గొని పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ జగన్మోహనరావు మాట్లాడుతూ ఐదేళ్ళ లోపు పిల్లల్లో సంభవించే ప్రాణాంతకమైన వ్యాధుల్లో న్యూమోనియా ఒకటని,వ్యాధి లక్షణాల ద్వారా సులభంగా గుర్తించవచ్చని పేర్కొన్నారు. వ్యాక్సిన్ స్టాకు వివరాలు ఈవిన్‌లో ఎప్పటికప్పుడు ఆన్లైన్ నమోదు చేయాలని ఫార్మసిస్ట్ కు సూచించారు. అత్యవసర చికిత్స మందులు,వైద్య పరికరాలు ఆసుపత్రిలో అందుబాటులో ఉంచాలన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు డాక్టర్ జి.హరికృష్ణ, ఎమ్.డాక్టర్ వి.కిరణ్ కుమార్, డాక్టర్ ఎమ్.నిఖిల,సూపర్ వైజర్స్ వెంకటరత్నం,నరస్వతి,జయగౌడ్, ఐసిడిఎస్ సూపర్ వైజర్ రాజశ్రీ, వైద్య సిబ్బంది, అంగన్వాడీ సిబ్బంది, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

రోడ్ల దుస్థితిపై టీడీపి జనసేనల నిరసన

విశాలాంధ్ర -బలిజిపేట: నియోజక వర్గంలో రోడ్లు పరిస్థితి ఏంతో అధ్వానంగా తయారైందని తెలుగుదేశం పార్టీ, జనసేన నాయ కులు తెలిపారు. శనివారం పెదపెంకి- బొబ్బిలి రోడ్డుపై నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈకార్యక్రమంలో టీడీపి అధ్యక్షులు పెంకి,వేణుగోపాల్ ,అరుకు పార్లమెంట్ బిసి సెల్ అధ్యక్షులు బూరాడ రామమోహనరావు, మజ్జిఅప్పారావు, బంకురు పోలీనాయుడు, భోగిరామారావు, కొవ్వాడ శ్రీనివాసరావు. పి. పైడరాజు, ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.

మక్కువ-సాలూరు రహదారిలో గుంతలు... మా కెన్నాళ్ళీ బాధలు



విశాలాంధ్ర-మక్కువ : మన్యం జిల్లా మక్కువ మండలంలో మక్కువ రహదారి . సాలూరు గుంతల మధ్య గుంతల ఆంధ్ర ప్రదేశ్ కి దారేది కార్యక్రమం నిర్వహించారు మక్కువ జనసేన పార్టీ నాయకులు ఈ కార్యక్రమానికి సాలూరు నియోజకవర్గ సమన్వయకర్త గేదెల రిషివర్ధన్ మక్కువ మండల సీనియర్ నాయకులు చప్ప రమేష్ సీనియర్ కార్యకర్తలు బోను పాపారావు జగదీష్ నాయుడు రాజు. జన సైనికులు పాల్గొన్నారు.

సి.ఎస్.సి అకాడమీతో అవంతి ఇంజనీరింగ్ కళాశాల ఒప్పందం



విశాలాంధ్ర -భోగాపురం: భారత ప్రభుత్వ నైపుణ్యాభివృద్ధి సంస్థ సి.ఎస్.సి అకాడమీ (మినిస్ట్రీ ఆఫ్ ఎలక్ట్రానిక్స్ అండ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ)తో తగరపువలస అవంతి ఇంజనీరింగ్ కాలేజీ అవగాహన ఒప్పందం కుదుర్చుకున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డా. బి. మురళీకృష్ణ తెలిపారు. దీని వలన విద్యార్థులకు రీసెర్చ్ డెవలప్మెంట్, టెక్నాలజీ స్కిల్స్ పై నైపుణ్యం సాధించేందుకు ఉపయోగపడుతుందన్నారు. ఎస్సీ,ఎస్టీ విద్యార్థిని, విద్యార్థులకు నైపుణ్యాభివృద్ధిశిక్షణ కోసం, నూతన సాంకేతిక రంగములో విప్లవాత్మక మైన మార్పులపై శిక్షణ, అవగాహన కల్పించి వారికి ఉన్నతమైన రంగాలలో అభివృద్ధి కల్పించడానికి ఈ కార్యక్రమం ఎంతో ఉపయోగ కరంగా ఉంటుందని అవంతి కళాశాల యాజమాన్యం సంతోషం వ్యక్తం చేసారు. కళాశాల డైరెక్టర్ డా. చంద్రశేఖర్, అధ్యాపక బృందం హర్షం వ్యక్తం చేసారు.

బాలల హక్కులు సమాజానికి తెలియాలి

బాల్య వివాహాలు చేసే వారి పట్ల కఠినంగా వ్యవహరించాలి : కలెక్టర్ నాగలక్ష్మి

విశాలాంధ్ర-విజయనగరం : బాలల హక్కుల గురించి బాలలకు, సమాజానికి తెలియజేయవలసిన అవసరం ఉందని జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి తెలిపారు. బాలలు తమ బాల్యాన్ని అనుభవిస్తూనే నచ్చిన రంగం లో ఎదిగాలని పిలుపునిచ్చారు. కలెక్టరేట్ ఆడిటోరియం లో శనివారం ఎ.పి బాలల హక్కుల పరిరక్షణ కమిషన్, మరియు ఐ.సి.డి.ఎస్, బెజ్జిపురం యూత్ క్లబ్ , కైలాష్ సత్యర్థి చిల్డ్రన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో బాలల హక్కుల వారోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరైనారు. ఈ సందర్బంగా ఆమె మాట్లాడుతూ ఆడ పిల్లల చదువు తల్లి దండ్రులకు ఆటంకం కాకూడదనే ఉద్దేశ్యంతోనే ప్రభుత్వం ఉన్నత విద్య వరకు డి.బి.టి పథకం ద్వారా నగదు చెల్లించే అనేక పథకాలను అమలుచేస్తోందని తెలిపారు. అంగన్వాడీ నుండి హై స్కూల్ వరకు పాఠశాలలలో పౌష్టికాహారాన్ని అందిస్తూ ఆరోగ్యకరమైన వాతావరణం లో పిల్లలకు చదువు అందించడం జరుగుతోందన్నారు. ప్రభుత్వం అనేక పథకాలను అమలు చేస్తున్నందున కనీసం 18 ఏళ్ళు నిండే వరకు బాలికలను ప్రతి తల్లి దండ్రులు చదివించాలని, పెళ్లి చేయరాదని కోరారు. బాల్య వివాహాలను జరిపే తల్లి దండ్రుల పైన, వివాహానికి ఏర్పాట్లు చేసేవారి పైన, పురోహితులు ఆఖరికి బాల్య వివాహాలకు హాజరయ్యే అతిధుల పైన కూడా కేసు బుక్ చేయాలని , బాల్య వివాహాల పట్ల కఠిన వైఖరి ప్రదర్శించాలని తెలిపారు. సమాజ పరంగా, శాఖా పరంగా కూడా పూర్తిగా బాల్య వివాహాలను అరికట్టాల్సిన అవసరం ఉందన్నారు. బాల్య వివాహాల వలన ఎర్లీ ప్రేగ్నన్సి లతో కాన్పు లోనే బిడ్డలు, తల్లులు మరణిస్తున్న పరిస్థితులు ఉన్నాయని, ఈ విషయాలను ప్రతి తల్లి దండ్రి తెలుసుకునేలా మహిళా పోలీస్, అంగన్వాడీ కార్యకర్తలు అవగాహన కలిగించాలన్నారు. బాలలకు స్వేచ్చగా చదువుకొని, వారికీ నచ్చే రంగం లో ఎదగడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అన్నారు. ఎ.పి బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ చైర్మన్ కేసలి అప్పారావు మాట్లాడుతూ బాలల హక్కుల ఉల్లంఘన జరిగితే చర్యలు తప్పవని హెచ్చరించారు. టీనేజర్లు చెడు స్నేహాలు చేయ వద్దని, సెల్ ఫోన్లకు , సోషల్ మీడియాకు దూరంగా ఉండాలని , అనుకున్న లక్ష్యాలను చేరే వరకు కళ్ళ ముందు లక్ష్యమే కనపడాలని హితవు పలికారు. బాల్య వివాహాల నిరోధం పై కీలక బాధ్యత మహిళా పోలీస్ లకు ఉందని, నిరంతరం వీరు పర్యవేక్షణ గావించాలని అన్నారు. యుక్త వయసు ఆడపిల్లలు జాగ్రత్తగా ఉండాలని అన్నారు.

మహిళా హక్కుల కమిటీ చైర్పర్సన్ హిమ బిందు మాట్లాడుతూ ఆడ పిల్లల పై అనవసర ఆంక్షలు ఉండకూడదని, ఇవి వారి మానసిక ఎదుగుదలకు ఆటంకం కలిగిస్తాయని అన్నారు. అమ్మాయిల్ని, అబ్బాయిల్ని సమానంగా చూడాలని , తలి దండ్రులు ఉండి కూడా అనాథలుగా పిల్లల్ని చేయకూడదని తెలిపారు. జిల్లాలో బాల్య వివాహాల నిర్మూలనకు అనేక చర్యలు చేపట్టడం వలన తగ్గుముఖం పడుతున్నాయని అన్నారు. ఈ కార్యక్రమం లో బెజ్జిపురం యూత్ క్లబ్, ఐ.సి.డి.ఎస్ ల ద్వారా నిర్వహించిన పోటీలలో గెలుపొందిన వారికీ బహుమతులను , మెమెంటో లను అందజేశారు. జాతీయ స్థాయి లో స్కేటింగ్ లో మొదటి బహుమతి సాధించిన బొబ్బిలికుల లోహిత్ రెడ్డి, తైక్వాండో లో ఆసియ బుక్ అఫ్ రికార్డుస్ సాధించిన ఇషిత , నేషనల్ సూపర్ కిడ్ గా అవార్డు పొందిన్ ముచ్చి రేయప్ప నితీష్, శ్రేష్ఠ బాలిక గా అవార్డు పొందిన దివ్యాంగురాలు శ్రేయ మిత్ర , యునిసెఫ్ అంబాసిడర్ , సఖి గ్రూప్ కార్యకర్త పెదమజ్జి సౌభాగ్య, యు.ఎన్.ఓ లో ఎ.పి ఎడ్యుకేషన్ పై ప్రసంగించిన అల్లం రిశిత రెడ్డి, నేషనల్ కామన్ వెల్త్ లో గోల్డ్ మెడల్ సాధించిన బెల్లాన హారిక లను ఘనంగా సత్కరించి, మెడల్స్ అందజేశారు. ఈ కార్యక్రమం లో ఐ.సి.డి.ఎస్ పి.డి శాంత కుమారి, సి.డి.పి.ఓ లు, బెజ్జిపురం యూత్ క్లబ్ ప్రోగ్రాం డైరెక్టర్ ప్రసాద రావు,పలు పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు.

సమాజ పరిస్థితులు తెలుసుకోవడానికే కుల గణన

జిల్లా స్థాయి సదస్సులో కలెక్టర్ నాగలక్ష్మి

విశాలాంధ్ర-విజయనగరం: సమాజంలోని వివిధ వర్గాల స్థితిగతులను తెలుసు కోవడానికే ప్రభుత్వం కులగణను చేపడుతోందని కలెక్టర్ నాగలక్ష్మి అన్నారు. కుల గణన-2023పై వివిధ కుల సంఘాలు, సంస్థల అభిప్రాయాలను తెలుసుకొనేందుకు స్థానిక డిఆర్‌డిఏ సమావేశ మందిరంలో శనివారం జిల్లా స్థాయి సదస్సును నిర్వహించారు. ఈ సదస్సును జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి ప్రారంభిస్తూ, ఈ నెల 27 నుంచి జిల్లాలో అత్యంత పారదర్శకంగా, పకడ్బందీగా కుల గణనను నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. దీనికోసం ఒక సమగ్ర ప్రణాళికను రూపొందించామన్నారు. దీనిని మరింత సమర్ధవంతంగా నిర్వహించేందుకు అవసరమైన సలహాలు, సూచనలు అందజేయాలని కోరారు. సచివాలయ ఉద్యోగులు, వలంటీర్లు ఇంటింటికీ వెళ్లి వారం రోజులపాటు సర్వే చేస్తారని చెప్పారు. మొత్తం మూడు విధాలైన వివరాలను సేకరిస్తారని తెలిపారు. దీనిపై ఇప్పటికే వలంటీర్ల ద్వారా ఇంటింటికీ ప్రచారాన్నిప్రారంభించామని తెలిపారు. సర్వే స్వచ్ఛందమేనని, వివరాల కోసం ఎవరినీ బలవంతం పెట్టడం గానీ, ఆధారాలను అడగడం గానీ ఉండదని స్పష్టం చేశారు. వివరాలను తెలిపిన తరువాత, ఆ కుటుంబానికి చెందిన ఎవరో ఒక వ్యక్తి వాటిని నిర్ధారిస్తూ బయోమెట్రిక్ వేయాల్సి ఉంటుందని చెప్పారు. సేకరించిన వివరాలు పూర్తి గోప్యంగా, భద్రంగా ఉంటాయని కలెక్టర్ స్పష్టం చేశారు. రాజాం శాసన సభ్యులు కంబాల జోగులు మాట్లాడుతూ, రాష్ట్రంలో కుల గణన చేపట్టాలని ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహనరెడ్డి నిర్ణయించడం చారిత్రాత్మక నిర్ణయమని పేర్కొన్నారు. వివిధ కులాల అభ్యున్నతి గురించి ఇప్పటికే కార్పొరేషన్లను ఏర్పాటు చేశారని తెలిపారు. కులగణన ద్వారా ఆయా వర్గాల జనాభాను బట్టి సంక్షేమ పథకాలను అమలు చేయడానికి వీలు కలుగుతుందని, తద్వారా సామాజిక సమతుల్యతకు దోహదం చేస్తుందని అన్నారు. ప్రతీ ఇంటికీ వెళ్లి ఖచ్చితమైన వివరాలను సేకరించాలని సూచించారు. అలాగే సంచార జాతులపై దృష్టిపెట్టి, వారి వివరాలను కూడా పూర్తి గా సేకరించాలన్నారు. చదువు ద్వారా అభ్యున్నతిని సాధించవచ్చని, దీనిపై కుల సంఘాలు దృష్టి పెట్టాలని కోరారు. ఈ సదస్సులో జాయింట్ కలెక్టర్ మయూర్ అశోక్, డిఆర్ఓ ఎస్‌డి అనిత, జిల్లా ముఖ్య ప్రణాళికాధికారి పి.బాలాజీ, జిల్లా బిసి సంక్షేమాధికారి సందీప్, జెడ్‌పి సిఇఓ కె.రాజ్‌కుమార్, గ్రామ, వార్డు సచివాలయాల నోడల్ ఆఫీసర్ నిర్మలాదేవి, సంక్షేమ శాఖల అధికారులు, వివిధ కార్పొరేషన్ల ఛైర్మన్లు, డైరెక్టర్లు, కుల సంఘాల నాయకులు, ప్రతినిధులు పాల్గొన్నారు.

వికసిత్ భారత్ సంకల్ప్ యాత్ర విజయవంతంగా నిర్వహించాలి



విశాలాంధ్ర-గుమ్మలక్ష్మీపురం : వికసిత్ భారత్ సంకల్ప్ యాత్ర విజయవంతంగా నిర్వహించాలని పార్వతీపురం ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి సి విష్ణు చరణ్ మండల అధికారులను ఆదేశించారు. వికసిత్ భారత్ సంకల్ప్ యాత్ర నిర్వహణ తీరు, ప్రజల భాగస్వామ్యంను పరిశీలించారు. వచ్చే వారం పి.ఆమిటి, కొండవాడ, లక్కగూడ, చేముడుగూడ తదితర గ్రామాల్లో వికసిత్ భారత్ సంకల్ప్ యాత్ర నిర్వహణ ఏర్పాట్లను శనివారం ప్రాజెక్టు అధికారి పరిశీలించారు. ప్రజలకు వికసిత్ భారత్ సంకల్ప్ యాత్ర సభలపై ముందస్తు సమాచారం అందించాలని ఆయన ఆదేశించారు. ప్రభుత్వ పథకాలలో నమోదు కాకుండా ఉన్నవారి జాబితా సాధ్యమైనంత మేరకు ముందుగా సేకరించి వారిని పథకాల కోసం నమోదు చేయాలని సూచించారు. అర్హులైన ప్రతి ఒక్కరూ లబ్ధి పొందాలని ఆయన ఆదేశించారు.

పాఠశాలలో రూఫ్ వాటర్ హార్వెస్టింగ్ కట్టడాలు ఉండాలి

పాఠశాలలలో రూఫ్ వాటర్ హార్వెస్టింగ్ కట్టడాలు ఉండాలని ప్రాజెక్టు అధికారి ఆదేశించారు. పి.ఆమిటి గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలలో రూఫ్ వాటర్ హార్వెస్టింగ్ కట్టడాలను పరిశీలించారు. రూఫ్ వాటర్ హార్వెస్టింగ్ కట్టడాల ద్వారా భూగర్భ జలాలు పెరుగుతుందని, నీటి ఎద్దడి అవకాశాలు ఉండవని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో తహాశీల్దార్ రాములమ్మ, మండల పరిషత్ అభివృద్ధి అధికారి తదితరులు పాల్గొన్నారు.

ఇసుక ట్రాక్టర్ పట్టివేత

విశాలాంధ్ర-దత్తిరాజేరు : మండల పరిధిలో గల తాడేందొర వలస గ్రామానికి చెందిన వ్యక్తిపై శనివారం ఏపి 35 వై 6148 నెంబర్ గల ట్రాక్టర్ తోఅక్రమంగా ఇసుక ను తరలిస్తుండగా పక్కా సమాచారంతో ఎస్ బూర్జివలస ఎస్ఐ లక్ష్మి ప్రసన్న కుమార్ ట్రాక్టర్ ను పట్టుకొని కేసు నమోదు చేశారు. మండలంలో చాలా చోట్ల ఇసుక అక్రమంగా రవాణా సాగుతుంది. పోలీస్ లు దీనిపై గట్టి చర్యలు చేపట్టాలని మండల వాసులు కోరుతున్నారు.

జంగిలి మొంగారా"పుస్తకావిష్కరణ

విశాలాంధ్ర-విజయనగరం: జిల్లా కేంద్ర గ్రంథాలయంలో "జంగిలి మొంగారా" నిత్యమల్లె అనే హిందీ పుస్తకం ఆవిష్కరణ శనివారం జరిగింది. డిప్యూటీ ట్రాన్స్పోర్ట్ కమిషనర్ జి ఆర్ రవీంద్రనాథ్ పుస్తకావిష్కరణ చేశారు. జి ఎస్ చలం అధ్యక్షత న జరిగిన సభలో . సుబ్బారావు పుస్తక సమీక్ష చేశారు. సభలో రచయిత్రి కొంకేపూడి అనురాధ అనువాదకులు ఇనుగంటి జానకి , సభ నిర్వాహకులు రత్నాలు బాలకృష్ణ ప్రసంగించారు. అనంతరం బూసురపల్లి వెంకటేశ్వర్లు రచించిన దగ్ధగోళం దీర్ఘ కవితని రేపల్లి ఈశ్వరరావు సమీక్ష చేశారు. అనంతరం కవిసమ్మేళనం జరిగింది.

హిందూ సమ్మేళనంలో టీడీపీ ఇంఛార్జ్ కోళ్ల లలిత కుమారి

విశాలాంధ్ర-కొత్తవలస: ప్రస్తుత మన జీవన విధానంలో జానపద ప్రాచీన కళలను గుర్తించి, గౌరవించడం కోసం సమరసత సేవా ఫౌండేషన్ చేస్తున్న కృషి అభినందనీయమని శృంగవరపుకోట నియోజకవర్గ టీడీపీ ఇంఛార్జ్ మాజీ ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి అన్నారు. శనివారం కొత్తవలస మండల కేంద్రంలో ఉన్న శ్రీ రామ కళ్యాణమండపంలో సమరసత సేవా ఫౌండేషన్ కు చెందిన విభాగ్ సంయోజిక్ గరిమెళ్ళ రాధాకృష్ణ మరియు సమరసత సేవా ఖండ సంయోజిక్ కొరుపోలు అప్పారావు గారు ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. హిందూ డిసిప్లినరీ కమిటీ ఇంఛార్జ్ మరియు శ్రీ సమతానంద దుర్గా మహాపీఠం ఉత్తర పీఠాధిపతులు పూజ్యశ్రీ శ్రవణ చైతన్యానంద చిన్న స్వామిజీ వారు విచ్చేసి, సనాతన, సంస్కృతిత సంప్రదాయాలు, వాటి విశిష్టతలు, శాస్త్రీయత మనమందరం మననం చేసుకునే ప్రయత్నంలో సమరసత సేవా ఫౌండేషన్ప ర్యవేక్షణలో విశ్వరూప కళల ప్రదర్శన కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో రాష్ట్ర టీడీపీ కార్యనిర్వాహక కార్యదర్శి కోళ్ల బాలాజీ అప్పల రాంప్రసాద్, ఎల్.కోట మాజీ జడ్పీటీసీ కరెడ్ల ఈశ్వరరావు, మండల పార్టీ ఉపాధ్యక్షులు ఎల్లపు సూరిబాబు, ప్రధాన కార్యదర్శి కనకాల శివ, రాష్ట్ర అయ్యారక సాధికార సమితి కన్వీనర్ బంగారు రమేష్, విశాఖ టీడీపీ పార్లమెంటరీ బీసీ సెల్ ఉపాధ్యక్షులు బొబ్బిలి అప్పారావు మాస్టర్, తెలుగురైతు అధ్యక్షులు తిక్కాన చినదేముడు, తెలుగుయువత ఉపాధ్యక్షులు లెంక శ్రీను, వెలమ సాధికార సమితి కన్వీనర్ లాలం అర్జునరావు, జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు, యువత, అధిక సంఖ్యలో మహిళలు, హిందూ భక్తులు పాల్గొన్నారు.

స్క్రాప్ గోదాంలో హత్య : నిందితుడు బీహారి



విశాలాంధ్ర-విజయనగరం టౌన్: పట్టణంలో వీటి అగ్రహారం ఇండస్ట్రియల్ ఏరియాలో గల ఓ ప్లాస్టిక్ స్క్రాప్ గోదాములో శుక్రవారం అర్ధరాత్రి హత్య జరిగింది. వీటి అగ్రహారానికి చెందిన బంటుపల్లి అప్పలనాయుడు(70) బీహార్ రాష్ట్రానికి చెందిన కేశవ్ అలియాస్ కొనాల్ చేతిలో దారుణ హత్యకు గురయ్యాడు. మృతుడు అప్పలనాయుడు గత కొన్ని సంవత్సరాలుగా ఈ గోదాములో నైట్ వాచ్మెన్ గా పనిచేస్తున్నాడు. ఇదే గోదాంలో నిందితుడు కేశవ్ కూడా పనిచేస్తున్నాడు. నిందితుడు కేశవ్ శుక్రవారం రాత్రి గోదాము నుంచి కొన్ని వస్తువులను దొంగలించి బయటికి తరలిస్తున్న సమయంలో మృతుడు అప్పలనాయుడు అడ్డుకోవడంతో నిందితుడు కేశవ్ అప్పలనాయుడు చేతిని కొరికి అక్కడ నుంచి వెళ్లిపోయాడు. దీంతో అప్పలనాయుడు ఈ విషయాన్ని యజమా నికి ఫోన్లో సమాచారం అందించాడు. నిందితుడు మరలా అర్ధరాత్రి సమయంలో గోదాము కు వచ్చి అప్పలనాయుడు పై గుణపంతో దాడి చేసి హత మార్చాడు. శనివారం ఉదయం గోదాము కు వచ్చిన కొంతమంది కార్మికులు రక్తపుమడుగులో పడి ఉన్న అప్పలనాయుడుని చూసి కుటుంబ సభ్యులకు సమాచారం అందజేశారు.కుటుంబ సభ్యులు ఫిర్యాదు మేరకు రూరల్ పోలీసులు సంఘటన స్థలానికి వచ్చి హత్య జరిగిన తీరును పరిశీలించారు. డిఎస్పి గోవిందరావు సంఘటన స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పరిశీలించారు. క్లూస్ టీం సహకారంతో అవసరమైన ఆధారాలను సేకరించి, నిందితుడిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.

జగన్ పాలనలో ప్రభుత్వ వసతి గృహాల్లో సంక్షేమం నిల్

జనసేన నేత గురాన అయ్యలు

విశాలాంధ్ర -విజయనగరం టౌన్: విజయనగరం జిల్లాలో పేరుకుపోయిన విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ శనివారం కలెక్టరేట్ వద్ద ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యాన జరుగుతున్న నిరవధిక నిరాహార దీక్షలకు జనసేన నేత గురాన అయ్యలు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా గురాన అయ్యలు మాట్లాడుతూ జగన్ పరిపాలనలో ప్రభుత్వ వసతి గృహాల్లో సంక్షేమం గురించి పట్టించుకోవడం లేదని విమర్శించారు. విద్యలనగరం విజయ నగరం అనే చరిత్ర మన జిల్లాకి ఉందని ,అలాంటి జిల్లాకి ఈ నాలుగు ఏళ్ల కాలంలో ప్రభుత్వం విద్యారంగానికి ఏం చేసిందో చెప్పాలని డిమాండ్ చేశారు. విద్యారంగం నిధులు విద్యారంగానికే ఖర్చు చేయాలని కోరారు. విద్యా శాఖ మంత్రి జిల్లాలోనే ఉన్నా మన జిల్లా లో విద్య పరిస్థితి ఇంత దారుణంగా వుండడం సిగ్గుచేటు అని అన్నారు. పట్టణంలో ప్రతి చోట వాటర్ ఫౌంటైన్ లు కట్టిస్తున్నామని గొప్పలు చెప్పుకుంటున్న పాలకులు.. సంక్షేమ హాస్టల్స్ లో విద్యార్థులకు కనీసం తాగు నీరు ఇవ్వలేక పోవడం ఏంటని విమర్శించారు. వసతి గృహంలో మూడు వందల మందికి నాలుగు బాత్ రూమ్‌లు మాత్రమే వుండటం దారుణమన్నారు. వసతిగృహాల్లో మౌలిక వసతులు కల్పించమని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జనసై నికులు ఏంటి రాజేష్, ఎల్.రవితేజ, అడబాల వేంకటేష్, ఎమ్ .పవన్ కుమార్, పృథ్వీ భార్గవ్, కంది సురేష్ కుమార్, మధు పాల్గొన్నారు.

భారత్ కు మద్దతు తెలుపుదాం

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : 12 ఏళ్ల అనంతరం భారత్ జట్టు ప్రపంచ క్రికెట్ కప్పు టోర్నీలో ఫైనల్ చేరుకోవడంతో ప్రజలందరూ భారత క్రికెట్ జట్టుకు తమ మద్దతు తెలపాలని విజయనగరం జిల్లా క్రికెట్ అసోసియేషన్ కార్యదర్శి ఎమ్ ఎల్ ఎన్ రాజు తెలిపారు. ఐస్ ఫ్యాక్టరీ జంక్షన్ సమీపం, ఎగ్జిబిషన్ మైదానంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆదివారం భారత్, ఆస్ట్రేలియా జట్ల మధ్య జరిగే ప్రపంచ కప్ ఫైనల్ పోటీల సందర్భంగా జిల్లా కేంద్రంలోని ధర్మపురి రోడ్డు, ఐస్ ఫ్యాక్టరీ జంక్షన్ సమీపంలో ఉన్న మైదానంలో భారీ ఎల్ఈడి స్క్రీన్ ను ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు జిల్లా అధికారులు పాల్గొంటారని తెలిపారు. క్రికెట్ మ్యాచ్ వీక్షణకు ఎటువంటి ప్రవేశ రుసుము లేదని ఆయన తెలిపారు. భారీ ఎల్ఈడి స్క్రీన్ తో పాటు డీజే సౌండ్, లైటింగ్, ఫుడ్ కోర్టులు ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. భారత జట్టు విజయాన్ని కాంక్షిస్తూ ప్రతి ఒక్కరు ఈ కార్యక్రమంలో పాల్గొనాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో విజయనగరం జిల్లా క్రికెట్ అసోసియేషన్ సెలెక్టర్ వర్మ కోచ్ సురేందర్, రమేష్ చంద్రశేఖర్, క్రీడాకారులు పాల్గొన్నారు.

విద్యార్థులు అనుకున్న లక్ష్య సాధనకు కృషి చేయాలి



విశాలాంధ్ర-గరివిడి: మండలంలో కాపుశంభాం గ్రామంలో జిల్లా పరిషత్ హైస్కూలు లిఆవరణలో జి.యం.ఆర్. వరలక్ష్మి ఫౌండేషన్ సోషల్ వారెంటర్ ప్రాజెక్టు వారి ఆధ్వర్యంలో విద్యార్థులకు విద్యా ద్వారా అభివృద్ధి చెందాలి మరియు నైతిక విలువలు వాటిపై అవగాహన సదస్సు నిర్వహించారు. కార్యక్రమంలో కాలేజ్ అసిస్టెంట్ ప్రొఫెసర్ పవన్ పాల్గొన్ని మాట్లాడుతూ విద్యార్థి దశ నుండి ఒక జీవిత ఆశయాన్ని ఏర్పచుకుని ముందుకు సాగాలన్నారు. అనంతరం 150 మంది విద్యార్థులకు విద్యార్థి నేస్తం నేతక విలువలు కలిగిన పుస్తకాలను పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో రాము, ఉపాధ్యాయులు ప్రాజెక్టు మేనేజర్ రెడ్డి రమణ, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ ఓటు హక్కు నమోదు చేసుకోవాలి



విశాలాంధ్ర -వెంటాడ: ప్రజాస్వామ్యంలో ప్రభుత్వాన్ని నిలబెట్టాలన్న కొత్త ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాలన్న ఓటు అనేది గొప్ప ఆయుధమని సమకాలిన నేటికాలంలో యువత ఓటు చాలా ప్రాముఖ్యమని 18 ఏళ్లు దాటిన ప్రతి ఒక్కరు ఓటర్ గా నమోదు చేసుకోవాలని తహసిల్దార్ రామకృష్ణ అన్నారు. సిస్టమెటిక్ ఓటర్ ఎడ్యుకేషన్ అండ్ ఎన్రోల్మెంట్ పార్టిసిపేషన్ ప్రోగ్రాం లో భాగంగా శనివారం పెదమేడపల్లి గ్రామంలో గల ఏపీ మోడల్ స్కూల్ కళాశాల విద్యార్థులతో నూతన ఓటర్స్ నమోదు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ వెంకట్రావు,పంచాయతీ కార్యదర్శి ఎంరవి, వీఆర్వో మురళి, మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ ఎం జగన్ మోహన్ రావు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.